


# ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక

సంపుటి: 3 సంచిక: 162 పేజీలు - 08

సోమవారం, సెప్టెంబర్ 4, 2023 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati




## జమిలీ ఎన్నికలకు
# అసలైన సవాళ్లు ఎన్నో

- పరిష్కారాలను కోవింద్ కమిటీ సూచించగలదా.?




**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** దేశంలో లోక్ సభ, రాష్ట్రాల అసెంబ్లీలు, స్థానిక ఎన్నికలకు కూడా ఒకే సారి ఎన్నికలు జరిపేలా సూచనలు చేసేందుకు మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ నేతృత్వంలో కమిటీని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. 18వ తేదీ నుంచి జరగనున్న ప్రత్యేక పార్లమెంట్ సమావేశాల్లో దీనిపై బిల్లు పెట్టే అవకాశం ఉంది. కానీ ఇది అంత సులువు కాదని సుదీర్ఘ కాలంగా జరుగుతున్న చర్చలు స్పష్టం చేస్తున్నాయి.


### సుదీర్ఘ కాలంగా జమిలీ ఎన్నికలపై చర్చలు

పార్లమెంట్‌కు, అసెంబ్లీకి ఒకేసారి ఎన్నికలు జరపాలనేది కొత్త వాదన కాదు. గతంలో నీతి ఆయోగ్ సూచించింది. లా కమిషన్ ప్రతిపాదించింది. ప్రధానమంత్రి మోడీ కూడా అనేక సార్లు చెప్పారు. పదే పదే ఎన్నికలు వస్తూండటం వల్ల అభివృద్ధి కుంటుపడుతుందన్నది మోడీ వాదన. అయితే జమిలీ ఎన్నికలు వల్ల ప్రజాస్వామ్య మౌలిక స్వరూపం మారిపోతుంది. దేశాన్ని అనేక రకాల సమస్యలు చుట్టుముడతాయి. లోతుల్లోకి వెళ్తేనే జమిలీ ఎన్నికల వచ్చే ఇబ్బందులు, సమస్యలు ఏమిటి అనేది తెలుస్తుంది. దేశంలో ప్రతి ఏడాది ఏదో ఒక ఎన్నిక వస్తూనే ఉంటుంది. పార్లమెంట్, అసెంబ్లీ, మధ్యంతర, ఉపఎన్నికలు ఇలా ఏదో రూపంలో ఎన్నికలు వస్తూనే ఉంటాయి. ప్రభుత్వాలు ఎన్నికల గురించి మాత్రమే ఆలోచిస్తున్నాయి. దీని వల్ల దీర్ఘకాల అభివృద్ధిపై దృష్టి సారించలేకపోతున్నారు. ఎప్పటికప్పుడు మళ్లీ అధికారంలోకి రావడంపైనే దృష్టి పెడుతున్నారు.

6లో ▶

## జమిలీ ఎన్నికలపై
# జగడం

- **జమిలి ఎన్నికలపై రాహుల్ గాంధీ స్పందన**
- **రామ్‌నాథ్ కోవింద్ కమిటీపై అనుమానాలు**
- **ఒకే దేశం ఒకే ఎన్నికపై కేంద్రం దూకుడు**



**న్యూఢిల్లీ :** దేశ వ్యాప్తంగా ఒకే ఎన్నిక నిర్వహించేందుకు కేంద్ర ప్రభుత్వం ఎంతో ఆసక్తి చూపిస్తోంది. ఈ క్రమంలోనే జమిలీ ఎన్నికల నిర్వహణ, అధ్యయనం కోసం మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలో 8 మంది సభ్యుల కమిటీని కూడా నియమించింది. తాజాగా ఆ కమిటీలోని సభ్యుల పేర్లను కూడా వెల్లడించింది. ఈ క్రమంలోనే ఈ కమిటీకి సంబంధించి హస్తం పార్టీ పలు అనుమానాలను వ్యక్తం చేసింది. జమిలీ ఎన్నికలు నిర్వహణపై కాంగ్రెస్ పార్టీ ఎంపీ రాహుల్ గాంధీ తాజాగా స్పందించారు. జమిలీ ఎన్నికల ఆలోచన అనేది భారత దేశ ఐక్యత, రాష్ట్రాలపై దాడి చేయడమేనని మండిపడ్డారు. ముఖ్యంగా రామ్‌నాథ్ కోవింద్ కమిటీని ఏర్పాటు చేయడంలో చూపించిన వేగం ఆ కమిటీకి ఇచ్చిన సూచనలు చూస్తుంటే అనుమానం కలుగుతోందని కాంగ్రెస్ పార్టీ సందేహం వ్యక్తం చేసింది. ఈ క్రమంలోనే ఆ కమిటీలో ఉండేందుకు తమ పార్టీ నేత నిరాకరించినట్లు స్పష్టం చేసింది.జమిలీ ఎన్నికలపై తాజాగా మాట్లాడిన రాహుల్ గాంధీ ఒకే దేశం ఒకేసారి ఎన్నికలు అనేవి భారతదేశ ఐక్యతపై

6లో ▶

## నేను వస్తుంటే రెచ్చగొట్టేలా
# ఫ్లెక్సీల ఏర్పాటు

- ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో లోకేశ్ యువగళం
- నిడమర్రు మండలంలో ఫ్లెక్సీల వివాదం
- తమ నాయకుడ్ని అవమానించేలా ఫ్లెక్సీలు పెడితే చింపేస్తామన్న లోకేశ్

6లో ▶



# ఐటీ నోటీసులు సాధారణమే

### ఆధారాలు చూపాల్సిన పనేలేదు



అమరావతి (ప్రశ్న న్యూస్) ఆదాయపు పన్ను శాఖ నోటీసులకు ఆధారాలు చూపాల్సిన అవసరమే లేదని, తెలుగు దేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఎన్నికల సమయంలో తన పై ఇలాంటి ఆరోపణలు చేయటం సర్వసాధారణమని ఆయన వ్యాఖ్యానించారు.

### తప్పుడు పార్టీ వైసీపీ - చంద్రబాబు

ప్రతి ఐదేళ్ళకు ఒకసారి ఎన్నికలు వస్తుంటాయని, అలాటి సమయంలోనే తనపై ప్రతి సారీ ఆరోపణలు చేస్తారని చంద్రబాబు నాయుడు అన్నారు. ఇప్పుడు కూడా అలాంటి ప్రయత్నమే చేస్తున్నారంటూ ఐటీ నోటీసులు ఉద్దేశించి చంద్రబాబు వ్యాఖ్యానించారు. అలాంటి వాటికి ఆధారాలు చూపాల్సిన అవసరమే లేదని చంద్రబాబు లైట్ తీసుకున్నారు. జగన్ పని అయిపోయిందని, జగన్ ఇంటికి పోవడం ఖాయమని చంద్రబాబు వ్యాఖ్యానించారు.

### చంద్రబాబు సెటైర్లు

రజనీ కాంత్ కొద్దిరోజుల క్రితం ఒక సభలో చెప్పిన తాజా డైలాగ్ ను ప్రస్తావిస్తూ

6లో ▶

# జీ20కి భారత నాయకత్వం పేద దేశాల్లో ఆత్మవిశ్వాసం నింపింది

- **ఈ ఏడాది జీ20 సదస్సుకు ఆతిథ్యమిస్తున్న భారత్**
- **ఏడాది పాటు జీ20 కూటమికి అధ్యక్ష బాధ్యతల్లో భారత్**
- **జీ20 కూటమిపై సానుకూల ప్రభావం కనిపిస్తోందన్న భారత్**
- **ప్రపంచ దేశాలు భారత్ ను చూసే కోణంలో మార్పు వచ్చిందని వెల్లడి**



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** ఈ ఏడాది జీ20 కూటమికి భారత్ అధ్యక్షత వహిస్తూ, శిఖరాగ్ర సదస్సుకు ఆతిథ్యం ఇస్తుండడంపై ప్రధాని నరేంద్ర మోదీ తన అభిప్రాయాలను పంచుకున్నారు. జీ20 సదస్సుకు భారత్ నాయకత్వం వహిస్తుండడం పేద దేశాల్లో ఆత్మవిశ్వాసం నింపిందని అన్నారు. మనదేశం అధ్యక్షత వహిస్తున్న నేపథ్యంలో జీ20 కూటమిపై సానుకూల ప్రభావం కనిపిస్తోందని తెలిపారు. జీ20లో భారత్ దార్శనికత, అభిప్రాయాలను ప్రపంచ దేశాలు భవిష్యత్ కు రోడ్ మ్యాప్ గా భావిస్తున్నాయని మోదీ పేర్కొన్నారు. జీడీపీని దృష్టిలో ఉంచుకుని చూడడం నుంచి, మానవీయ కోణంలో

6లో ▶

## కేసీఆర్ ఇచ్చే సీట్లు మాకు
# వెంట్రుకతో సమానం

### - సీపీఐ నారాయణ



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ సీఎం కేసీఆర్ ఇచ్చే సీట్లు తమకు వెంట్రుకతో సమానమని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఆదివారం ఆయన పార్టీ రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. కలిసి వస్తేనే కాంగ్రెస్‌తో కలిసి పోటీ చేస్తామన్నారు. లేదంటే తమకు బలం ఉన్న 20 స్థానాలు, సీపీఎంకు బలం ఉన్న కొన్ని స్థానాల్లో పోటీ చేస్తామన్నారు. జాతీయ స్థాయిలో పొత్తులు వేరు, రాష్ట్ర స్థాయిలో పొత్తులు వేరు అన్నారు. కేసీఆర్ కుటుంబం బీజేపీకి వత్తాసు పలుకుతోందని

6లో ▶

## తెలంగాణకు
# భారీ వర్ష సూచన

- పలు జిల్లాలకు అలర్ట్ జారీ చేసిన ఐఎండీ




హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలో గత కొద్ది రోజులుగా పొడి వాతావరణం నెలకొంది. దీంతో ప్రజలు ఎండ, ఉక్కపోతతో ఇబ్బంది పడ్డారు. అయితే తాజాగా రాష్ట్రాన్ని వరుణుడు కరుణించాడు. రాష్ట్రం మొత్తం

6లో ▶

# తప్పిన పెను ప్రమాదం

- ఈటల కాన్వాయ్‌కి ప్రమాదం - నుజ్జునుజ్జయిన కారు




కరీంనగర్ (ప్రశ్న న్యూస్) హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌కు త్రుటిలో పెద్ద ప్రమాదమే తప్పింది. ఆయన ప్రయాణిసున్న కాన్వాయ్ ప్రమాదానికి గురైంది. అయితే ఈ ఘటనలో ఈటలకు ఎలాంటి ప్రమాదం జరగకపోవటంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. కాగా ఆయన కాన్వాయ్‌లో ఓ కారు ముందు భాగం మొత్తం నుజ్జు నుజ్జయింది. హుజూబాద్‌లో ఓ కార్యక్రమంలో పాల్గొని తిరిగి హైదరాబాద్ వస్తుండగా మానకొండూర్ మండలం లలితాపూర్ వద్ద ఈటల కారుకు అనుకోకుండా గొర్రెల మంద అడ్డు వచ్చింది. గొర్రెలను గమనించి డ్రైవర్ సడెన్ బ్రేక్ వేయటంతో కారు ఒక్కసారిగా ఆగిపోయింది. దీంతో

6లో ▶

## ఎన్నికల్లో గెలిచి కేసీఆర్‌కు కానుక ఇద్దాం

### - ఎమ్మెల్సీ కవిత



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో సింగరేణి ప్రాంతంలో గులాబీ జెండా ఎగరాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత అన్నారు. ఆదివారం హైదరాబాద్‌లోని నివాసంలో ఎమ్మెల్సీని సింగరేణి సంస్థకు చెందిన పాఠశాలల్లో కాంట్రాక్టు ప్రాతిపదికన పనిచేస్తున్న టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది కలిశారు. తమ సమస్యలను పరిష్కారించాలంటూ ఆమెకు వినతిపత్రం

6లో ▶

## అభ్యర్థులను అధిష్ఠానమే ఫైనల్ చేస్తుంది

- **ముగిసిన తెలంగాణ కాంగ్రెస్ ఎన్నికల కమిటీ సమావేశం**
- **అభ్యర్థులకు టికెట్లు ప్రకటించే అధికారం తమకు లేదన్న రేవంత్**
- **కాండిడేట్ల ఎంపిక పూర్తిగా పారదర్శకమని వెల్లడి**
- **బీసీ సామాజిక వర్గానికి పెద్ద పీట వేస్తున్నామని వివరణ**




హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ కాంగ్రెస్ ఎన్నికల కమిటీ సమావేశం ముగిసింది. అనంతరం, టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, అభ్యర్థులను అధిష్ఠానమే ఖరారు చేస్తుందని వెల్లడించారు. టికెట్లు ప్రకటించే అధికారం రాష్ట్ర నేతలకు లేదని రేవంత్ స్పష్టం చేశారు. పీఈసీ ఎంపిక చేసిన అభ్యర్థుల జాబితాను సీల్డ్ కవర్ లో స్క్రీనింగ్ కమిటీకి అందజేస్తామని వివరించారు. ఈ కమిటీ మూడు రోజుల పాటు హైదరాబాద్‌లోనే వుంటుందని.. నేడు వేర్వేరుగా స్క్రీనింగ్ కమిటీ సమావేశమై అభిప్రాయాలు

6లో ▶

## ఆదిత్య ఎల్-1 కక్ష్యను విజయవంతంగా
# పొడిగించిన ఇస్రో

- **తొలి భూ కక్ష్య పొడిగింపు విన్యాసాన్ని విజయవంతంగా చేపట్టిన ఇస్రో**
- **16 రోజుల పాటు భూ కక్ష్యలోనే చక్కర్లు కొట్టనున్న ఆదిత్య**
- **సెప్టెంబర్ 5న రెండో భూ కక్ష్య పెంపు విన్యాసాన్ని చేపట్టనున్న ఇస్రో**




బెంగళూర్ (ప్రశ్న న్యూస్) సూర్యుడిని అధ్యయనం చేయడం కోసం భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో ఆదిత్య ఎల్-1 ప్రయోగాన్ని చేపట్టిన సంగతి తెలిసిందే. పీఎస్ఎల్వీ సీ57 రాకెట్ ద్వారా ఆదిత్య ఎల్-1ను నిన్న శ్రీహరికోటలోని

6లో ▶

## భద్రాద్రి జిల్లా ఔట్ సోర్సింగ్
# ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం



కొత్తగూడెం (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్ర ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ పిలుపు మేరకు ఆదివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో నిర్వహించిన ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనంలో జిల్లాలో గల ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు 1500 పై చిలుకు ఉద్యోగస్తులు పాల్గొన్నారు. లక్ష మందితో కూడిన తెలంగాణా (రాష్ట్ర ఔట్ సోర్సింగ్ ఉద్యోగులతో మహా గర్జన సభ హైదరాబాద్ మహానగరంలో త్వరలోనే నిర్వహించుటకు జేఏసి పిలుపునిచ్చింది. తెలంగాణ ఉద్యమం నుండి మొదలుకొని నేటి బంగారు తెలంగాణ వరకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన ఎన్నో ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు అందించటంలో ప్రముఖ భూమిక పోషించి రాష్ట్ర ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు ప్రభుత్వానికి అండగా నిలిచారు. అలాగే గవర్నమెంట్ కూడా ఔట్ సోర్సింగ్ సిబ్బందికి వారి కుటుంబ సభ్యులైన 6 లక్షల కుటుంబం కోసం తమకు అండగా ఉండాలని సీఎం ను కోరుకుంటున్నామన్నారు. ఇన్ని సంవత్సరాలుగా శాంతియుతంగా సీఎం కేసీఆర్ పట్ల విధేయతతో రాష్ట్ర ఔట్ సోర్సింగ్ ఉద్యోగస్తులం సభలు నిర్వహించుకుంటునాము. ఇక నైన మా బాధలు పెద్ద మనస్సుతో అర్థం చేసుకొని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తారని ఈ సభ ద్వార ఔట్ సొర్సిగ్ ఉద్యోగస్తులం ఆశిస్తునామన్నారు. ఈ రాష్ట్రంలో ఉన్న ఎందరో ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను బలి తీసుకుంటున్న ఏజెన్సి వ్యవస్థని తక్షణమే రద్దు చేసి తమకు ప్రభుత్వమే నేరుగా జీతాలు ఇవ్వాలి. గవర్నమెంట్ ఒక్కోక్క ఉద్యోగి తరపున 18 శాతం జీఎస్టీ సెంట్రల్ వారికి, 5శాతం కమిషన్ ఏజెన్సీ కి ఇవ్వడం జరుగుతుందన్నారు. దీని వల్ల గవర్నమెంట్ కూడా ఆర్థిక భారం పెరుగుతుందని, తమకు చాలిచాలని జీతాలు ఇస్తున్నారు. అందుకే రద్దు చేసి నేరుగా ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా జీతాలు ఇస్తూ తమ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు, కుటుంబాలకు భద్రత కలిపిస్తూ 2020 పిఆర్సీ బకాయలను ఇచ్చి 2023 పిఆర్సీ ని కుడా అమలు చేయాలనీ ఈ ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల వేదిక ద్వారా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. 3 సంవత్సరాల కాలపరిమితి పూర్తియిన ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను తక్షణమే రెగ్యులర్ చేయాలని, 3 సంవత్సరాల కాలపరిమితి లోపు ఉన్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకి ఏజెన్సి లను రద్దు చేసి, ప్రభుత్వమే నేరుగా ప్రభుత్య ఉద్యోగులతో సమానంగా వేతనాలు చెల్లించాలని, రాష్ట్రంలో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగస్తులందరికీ హెల్త్ కార్డులు మంజూరు చేయాలని, రాష్ట్రంలో ఇప్పటివరకు మరణించిన ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల కుటుంబాలకు రూ.5.00 లక్షల ఆర్థిక సహాయం చేస్తూ, వారి కుటుంబలో ఒకరికి ఉద్యోగం కల్పించాలన్నారు. ఉద్యోగులను ఇష్ట రీతిన బదిలీలు చేయకూడదని, ఒక్క ఔట్ సోర్సింగ్ ఉద్యోగిని కూడా తొలగించకూడదని, ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా సెలవులు మంజూరు చేయాలని, 2020 పిఆర్సీ ప్రకారం బకయీలు అందరికి తక్షణమే చెల్లించాలని, అలాగే ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకి 2023 పిఆర్సీ ప్రకారం కూడా జూలై 2023 నుంచే వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్టేట్ జేఏసీ నాయకులు పులి లక్ష్మయ్య, జిల్లా జేఏసీ నాయకులు దిలీప్, కొండా రెడ్డి, సునీత, అలి, సత్యనారాయణ, శ్రీనివాస్, శ్రీకాంత్, కిరణ్ కుమార్ మిగిలిన సభ్యులు పాల్గొన్నారు.

# భారీ వర్షంలో ముదిరాజుల నిరసన

**- తమ హక్కుల సాధన కోసం భారీ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా తరలివచ్చిన ముదిరాజులు**




సిరిసిల్ల( ప్రశ్న న్యూస్) జిల్లా కేంద్రంలో ముదిరాజ్ లు మహాధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ముదిరాజులకు బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే టికెట్స్ ఇవ్వకపోవడానికి నిరసిస్తూ అంబేద్కర్ చౌక్ లో నిరసన వ్యక్తం చేశారు. అన్ని రాజకీయ పార్టీలు ముదిరాజ్ కులస్తులకు



జనాభా ప్రాతిపాదికన ఎమ్మెల్యే టికెట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. సిరిసిల్ల జిల్లా కేంద్రంలో జ్యోతి రావు పూలే, సావిత్రిబాయి పూలే, తెలంగాణ అమరుడు కానిస్టేబుల్ కిష్టయ్య ముదిరాజ్ , విగ్రహాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. తమ డిమాండ్లను పరిష్కరించలేని పక్షంలో బీఆర్ఎస్ పార్టీని ఓడిస్తామని హెచ్చరిక చేశారు.సిరిసిల్లలో కేటీఆర్ ని ఓడగొట్టి తీరుతామని హెచ్చరించారు.తమ హక్కుల సాధన కోసం భారీ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా తరలివచ్చిన ముదిరాజ్ కులస్తులు, భారీ వర్షంలోనూ సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ముదిరాజుల మహా ధర్నా నిర్వహించి తమ ఉనికిని చాటుకున్నారు. ముదిరాజులకు జరిగిన అన్యాయంపై పోరాడుతామని, తప్పును సరిదిద్దుకోకపోతే గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ముదిరాజుల మహా ధర్నా కార్యక్రమానికి జిల్లాలో నలుమూలల నుండి భారీ సంఖ్యలో ప్రజలు జిల్లా కేంద్రానికి తరలివచ్చి తమ నిరసనను తెలియజేశారు. ఈ కార్యక్రమం ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు రానవేణి లక్ష్మణ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. వివిధ మండలాల ముదిరాజ్ సంఘాల అధ్యక్షులు ముదిరాజ్ కులాబాంధవ్యులు, వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో ముదిరాజులు హాజరయ్యారు.

# హల్లో బీసీ మహిళలు, చలో హైదరాబాద్ సింహగర్జన

**- సింహగర్జనకు లక్ష మంది మహిళాలోకం కదలిరావాలని పిలుపు - ఈనెల 10న సరూర్ నగర్ స్టేడియంలో బీసీల సింహ గర్జన**
**- బీసీలకు 60 సీట్లు కేటాయించాలని మణిమంజరి సాగర్ డిమాండ్ - మహిళా కోటాలో 33 శాతం ఎమ్మెల్యే టిక్కెట్లు ఇవ్వాలని పట్టు**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** బీసీలకు రాజ్యాధికారం కావాలని కోరుతూ జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బీసీ సింహ గర్జన నిర్వహిస్తున్నారు. ఈ నెల 10న హైదరాబాద్ సరూర్ నగర్ స్టేడియంలో నిర్వహించనున్న బీసీల సింహ గర్జనకు ప్రతీ బీసీ హాజరుకావాలని సంఘం పిలుపునిచ్చింది. ఈ మేరకు బీసీ మహిళలంతా భారీగా హాజరయ్యి గర్జనను విజయంవంతం చేయాలని బీసీ మహిళ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు మనిమంజరి సాగర్ అభ్యర్థించారు. సింహగర్జనకు రాష్ట్ర వ్యాప్తంగా 2 లక్షల మంది బీసీలు హాజరుకానున్నట్లు ఆమె తెలిపారు. దాదాపు లక్ష మంది బీసీ మహిళలు ఈ గర్జనకు తరలిరానున్నట్లు ధీమా వ్యక్తం చేశారు.

ఈ మేరకు ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ క్వార్టర్స్ లో ఆదివారం మహిళా సంక్షేమ సంఘం ముఖ్య నాయకురాళ్లు సమావేశమయ్యారు. అనంతరం కరపత్రాన్ని ఆవిష్కరించారు. బీసీల జనాభా 60 శాతం ఉంటే, చట్ట సభల్లో కేవలం 20 శాతమే ఉన్నారని ఆందోళన వ్యక్తం చేశారు.

### పట్టుమని 10 శాతం లేనివాళ్లే పాలకులా.? మణిమంజరి

పట్టుమని 10 శాతం జనాభా లేనివాళ్లు ప్రభుత్వాలను నడిపిస్తున్నారని, పాలకులాగా పాలిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగం అమల్లోకి వచ్చి 73 ఏళ్లు గడిచినా అప్పటి ఉమ్మడి ఏపీతో పాటు ప్రస్తుతం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో బీసీలకు రాజ్యాధికారం దక్కలేదన్నారు.

### 60 శాతం సీట్లు ఇవ్వాల్సిందే..

అన్ని కులాలకు ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ఎంపీ సీట్లు దక్కాలన్నా, సామాజిక న్యాయం రావాలన్న, సబ్బండ కులాలకు రాజ్యాధికారం దక్కాలన్నా రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు 60 శాతం సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు.

### బీసీ మహిళలకు బీఆర్ఎస్ టిక్కెట్లు ఎన్ని.?

ఇటీవలే అధికార పార్టీ బీఆర్ఎస్, 60 శాతం జనాభా ఉన్న బీసీ మహిళలకు ఎన్ని టిక్కెట్లు కేటాయించారని మణిమంజరి ప్రశ్నించారు. ఒక్కటంటే ఒక్క టిక్కెట్ బీసీ మహిళలకు కేటాయించలేదని తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. కాంగ్రెస్, బీజేపీలు ఇంకా అభ్యర్థులను ప్రకటించలేదు కనుక, బీసీలకు, మహిళలకు జనాభా దమాషా ప్రకారం టిక్కెట్లు ఇవ్వాలని కోరారు.

### బీసీ మహిళలు మేల్కొన్నారు..

బీసీ మహిళలకు పథకాలు, సబ్సీడీలు ఇవ్వడం కాదని, ముందు ఎమ్మెల్యే, ఎంపీ టిక్కెట్లు ఇవ్వాలని రాజకీయ పార్టీలను గట్టిగా కోరుతున్నారు. ఎమ్మెల్సీలు, నామినేటెడ్ పోస్టులు, రాష్ట్ర స్థాయి ఛైర్మన్ల ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. పొలిటికల్ పార్టీలకు, రాజకీయ నేతలకు, చివరికి ప్రభుత్వానికి మహిళలంటే కేవలం మహిళా కమిషన్, స్త్రీ సంక్షేమ శాఖ మాత్రమే గుర్తుకురావడంపై మణిమంజరి తీవ్ర అభ్యంతరం తెలిపారు. ఇస్రో చేపట్టిన కీలకమైన చంద్రయాన్-3, ఆదిత్య ఎల్1 ప్రాజెక్టుల్లో మహిళా శాస్త్రవేత్తలే ముందుండి నడిపించారని ఆమె గుర్తు చేశారు. ఓ వైపు మహిళలు చంద్ర మండలం, సూర్యుడి వద్దకు రాకెట్లను పంపిస్తుంటే, మరోవైపు మహిళలను రాజకీయాలకు రాకుండా తొక్కేస్తున్నారని మండిపడ్డారు.

### మహిళలకు భద్రత లేదు..

రాష్ట్ర వ్యాప్తంగా చిన్నారుల నుంచి వృద్ధ మహిళల వరకు ప్రతీ రోజూ అఘాయిత్యాలు జరుగుతుండటంపై మణిమంజరి ఆందోళన వ్యక్తం చేశారు. సమాజానికి ఇది హానికరమన్నారు. ఇలాంటి ఘటనలు ఆగిపోవాలంటే మహిళలు రాజ్యాధికారం సాధించాలన్నారు.

బీసీ మహిళలకు చట్టసభల్లో అన్ని స్థానాలు సీట్లు, టిక్కెట్లు కేటాయించాలని ఆమె డిమాండ్ చేశారు. రాజకీయాల్లో మహిళల పాత్ర లేకుంటే ఆ సమాజం వెనుకబాటుకు గురవుతుందన్నారు. వెనుకబడిన కులాలకు రాజకీయ సాధికారత కల్పించాలని అన్ని పార్టీలను ముక్తకంఠంతో కోరారు. కార్యక్రమంలో సంఘం మహిళా నేతలు తారకేశ్వరి, సుజాత, పద్మశ్రీ , శైలజ, దేవిక, విజయలక్ష్మి, రేణుక, రజిని వనజ, పద్మ, మీనా, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

# హసన్ పర్తి హరిత మిత్ర శాంతారామ్ కర్ణ ను అభినంచిన గవర్నర్ డాక్టర్ తమిళ్ సై సౌందర రాజన్

**- గవర్నర్ కు హరిత సంకల్ప కంకణం కట్టిన సుజాతా విద్యా నికేతన్ విద్యార్థులు**
**- గవర్నర్ ను హసన్ పర్తి కి ఆహ్వానించిన శాంతా రామ్ కర్ణ**
**- సుజాత విద్యా నికేతన్ ఉన్నత పాఠశాల హసన్పర్తి హరిత మిత్ర పాఠశాల ప్రిన్సిపాల్ ఆకుతోట శాంతారా%శీ% కర్ణ చేపట్టిన పర్యావరణ హిత కార్యక్రమాలను అభినందించిన రాష్ట్ర గవర్నర్ డాక్టర్ తమిలి సై సౌందరరాజన్**



**హన్మకొండ(ప్రశ్న న్యూస్)** సుజాత విద్యానికేతన్ ఉన్నత పాఠశాల హసన్ పర్తి పర్యావరణ మిత్ర యూనిట్ గత 20 సంవత్సరాలుగా చేస్తున్న పర్యావరణహిత కార్యక్రమాలకు గాను పాఠశాల ప్రిన్సిపాల్ ఆకుతోట శాంతారాం కర్ణని రాజ్ భవన్, హైదరాబాద్ యందు రాష్ట్ర గవర్నర్ డాక్టర్ తమిలి సై సౌందర రాజన్ అభినందించారు. సుజాత విద్యానికేతన్ ఉన్నత పాఠశాల పర్యావరణ మిత్ర యూనిట్ ఆధ్వర్యంలో 22 సంవత్సరం నుండి వివిధ గ్రామాలలో, దేవాలయాలలో, విద్యార్థుల ఇండ్లలో సుమారు 24 వేల మొక్కలు నాటడం, మట్టి వినాయక విగ్రహాల తయారీ ఉచిత పంపిణీ, కాలుష్య నియంత్రణ కార్యక్రమాలను చేపట్టారు. ఈ కార్యక్రమలకు గానూ మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ద్వారా పర్యావరణ మిత్ర అవార్డు, జాతీయస్థాయిలో ఆరుసార్లు సెంటర్ ఫర్ ఎన్విరాన్మెంట్ ఎడ్యుకేషన్ (సీఈఈ) గుజరాత్, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ద్వారా 2012 నుండి 2017 వరకు పర్యావరణ మిత్ర అవార్డులు అందుకున్న దేశంలోనే ఏకైక పాఠశాలగా సుజాత విద్యా నికేతన్ ఉన్నత పాఠశాల గుర్తింపు పొందడం అభినందించదగిన విషయమని సంతోషం వ్యక్తం చేస్తూ ప్రశంసించారు. ఇకముందు కూడా ఇలాంటి పర్యావరణహిత కార్యక్రమాలు అనేకం నిర్వహించాలని సూచించారు. విద్యార్థులలో చిన్నప్పటి నుండే పర్యావరణ స్పృహ పెంపొందించడం అభినందనీయం అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆకుతోట శాంతారాం కర్ణ మాట్లాడుతూ హసన్ పర్తి డివిజన్ కేంద్రంలో ఒకేసారి ఐదువేల మొక్కలు నాటడం, గ్రీన్ బ్రిగేడ్ -2023 ఏర్పాటుకు గవర్నర్ ని ఆహ్వానించడం, అందుకు ఆమె సమయం కేటాయిస్తానని హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఇద్దరు రాష్ట్రపతులు డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం, ప్రణబ్ ముఖర్జీ, ఇద్దరు గవర్నర్లు బండారు దత్తాత్రేయ, డాక్టర్ తమిళిసై సౌందరరాజన్ లచే అవార్డులు, ప్రశంసలు పొందిన భారతదేశంలోనే ఏకైక పాఠశాలగా మా సుజాత విద్యానికేతన్ పాఠశాల నిలవడం చాలా గర్వకారణంగా ఉందని తెలిపారు. ఇక ముందు కూడా పర్యావరణ మిత్ర యూనిట్ ఆధ్వర్యంలో కాలుష్య నివారణ కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహించడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలిపినారు. సుజాత విద్యా నికేతన్ విద్యార్థులు గవర్నర్ కు హరిత మిత్ర సంకల్ప కంకణం కట్టారు. హసన్ పర్తి పర్యావరణ ఉద్యమ వేత్త శాంత రామ్ కర్ణ ను గవర్నర్ రాజ్ భవన్ లో అభినందిచడం పట్ల గ్రామ లోని ప్రజా ప్రతినిధులు, ప్రముఖులు, ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# ఘనంగా బోనాల పండగ





**అమనగల్ (ప్రశ్న న్యూస్)** మన తెలంగాణ పండుగలలో బోనాల పండుగ ఎంతో ప్రాధాన్యత సంతరించుకుంది. రంగారెడ్డి జిల్లా ఆమనగల్ మండల పరిధిలోని ఆకుతోటపల్లి గ్రామంలో బోనాల పండగను అత్యంత భక్తిశ్రద్దలతో జరుపుకున్నారు. తెలంగాణ ప్రజలు చాలా సంతోషంగా జరుపుకునే పండుగలలో భోనాల పండగ ఒకటి. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో శ్రావణమాసలో నిర్వహించే బోనాలపండగ ఎంతో ప్రచూర్యం పొందింది. గ్రామీణ ప్రాంతాలలో బోనాల పండుగ సందర్భంగా ఆలయాలు సర్వాంగ సుందరంగా రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించి ఘనంగా నిర్వహిస్తారు . ఈ బోనాల పండుగలో ఎన్నో శాస్త్రీయ కారణాలు ఉన్నాయి.

### బోనాల పండగ కు శాస్త్రీయ కారణాలు..

బోనం అంటే భోజనం అని అర్థం. ఆ భోజనాన్ని శ్రావణ మాసంలో అమ్మవారికి నైవేద్యంగా పెట్టడం ఆచారంగా వస్తున సంప్రదాయం. ముందుగా ఆ బోనాన్ని ఒక మట్టి కుండలో వండుతారు ఆలావండిన కుండకి సున్నము, పసుపు, కుంకుమ, వేపాకులతో అలంకరించి, ఆ కుండా పై ఒక దీపాన్ని ఉంచుతారు.ఇలా వండిన బోనం ఎంత పవిత్ర మైందంటే అంతే శుభ్రమైనది కూడా. అలా వండిన బోనాన్ని సున్నం, పసుపు, వేపాకులు పెట్టడం వలన ఎటువంటి చెడు క్రిమి కీటకాలు రావు. ఇందులో వాడిన సున్నం, పసుపు, వేపాకులు ఇవ్వన్ని యాంటీ సెప్టిక్, యాంటీ బైయోటిక్ కి సంబంధించినవే కాబట్టి ఇందులోకి ఎటువంటి క్రిమి కీటకాలకు బోనం లోపలికి వెళ్ళే అవకాశం లేదు. అందువలన ఈ బోనానికి ఇంత పవిత్రత, శుభ్రత ఉంటుంది. అలాగే మనం బోనం పై దీపం ఎందుకు పెడతారంటే ఒకవేళ మనం బోనం ఎత్తుకొని వెళ్ళే దారి కనుక చీకటిగా ఉంటే అప్పుడు మనకు ఆ దీపమే మనకు త్రోవ్వ చూపిస్తుంది అంటే దారిలో వెలుగుల అనమాట. ఇది బోణం యొక్క ప్రత్యేకత.



## సంపాదకీయం

# అభిమాన సంపన్నులు

విద్యావంతులైన వాళ్లు ఎవరైనా జీవితాంతం తమ గురువులను స్మరించుకుంటారు. మన దేశంలో గురుశిష్య పరంపర వేదకాలం నుంచి ఉంది. పాశ్చాత్య నాగరికతల్లో కూడా క్రీస్తుపూర్వం నుంచే గురుశిష్య పరంపర కొనసాగేది. విద్య నేర్పించే గురువులే లేకుంటే, ఈ ప్రపంచం ఇంకా అజ్ఞానాంధకార యుగంలోనే మిగిలి ఉండేదేమో! గురువులు లేని లోకాన్ని ఊహించుకోలేం.

గురువులు ఊరకే పాఠాలను వల్లెవేయించడమే కాదు, భావితరాలను జ్ఞానసంపన్నులుగా తీర్చిదిద్దుతారు. పరోక్షంగా సమాజాన్ని మెరుగుపరుస్తారు. బడిలో చేరిన పిల్లల మీద తల్లిదండ్రుల కంటే గురువుల ప్రభావమే ఎక్కువగా ఉంటుంది. పిల్లల్లో గురువుల మీద అమితమైన గురి ఉంటుంది. 'ఎలా ఆలోచించాలో తెలిసిన వాళ్లకు అధ్యాపకుల అవసరం లేదు' అని మహాత్మాగాంధీ అన్నారు. అయితే, అమాయకపు బాల్యావస్థలో ఆలోచనను పదునెక్కించే గురువులు అత్యవసరం.

జీవితాన్ని ప్రభావితం చేసే మానవ సంబంధాల్లో గురుశిష్య సంబంధం ప్రత్యేకమైనది. లోకంలో ఎందరో ఉత్తమ గురువులు, వారు తీర్చిదిద్దిన ఉత్తమ శిష్యులు ఉన్నారు. వారందరూ గతించిపోయినా, వారి చరిత్రను జనాలు చర్వితచర్వణంగా ఇప్పటికీ చెప్పుకుంటూనే ఉంటారు. మన పురాణాల్లోనూ గురుశిష్యుల కథలు కొల్లలుగా కనిపిస్తాయి. పురాణాల్లో దేవతలకు బృహస్పతి, రాక్షసులకు శుక్రాచార్యుడు గురువులుగా వాసికెక్కారు.

అవతార పురుషులైన రామ లక్ష్మణులకు విశ్వామిత్రుడు, బలరామకృష్ణులకు సాందీపని మహర్షి గురువులుగా ఉండేవారు. పురాణ గురువుల్లో మిగిలినవారిదంతా ఒక ఎత్తు అయితే, ప్రహ్లాదుడికి పాఠాలు చెప్పిన చండా మార్కుల వారిది మరో ఎత్తు. దండోపాయాన్ని సాధనంగా ఎంచుకున్న తొలిగురువు బహుశా ఆయనే! చండామార్క వారసులైన గురువులు అక్కడక్కడా తారసపడుతుంటారు.

మనుషుల్లో ఉండే వైవిధ్య వైరుధ్యాలు గురుశిష్యుల్లోనూ కనిపిస్తాయి. గురువులందరూ ఉత్తములేనని, శిష్యులందరూ ఆణిముత్యాలేనని చెప్పలేం. గురువుల్లో ఔదార్యమూ, ఉదాత్తతలతో పాటే స్వార్థ సంకుచిత లక్షణాలూ కనిపిస్తాయి. గురువులు కూడా మానవ మాత్రులే! ఏకలవ్యుడి బొటన వేలును గురుదక్షిణగా కోరిన ద్రోణుడు మనకు తెలుసు.

గురువుకే పంగనామాలు పెట్టిన ఆషాఢభూతి కూడా మనకు తెలుసు. గురజాడవారి 'కన్యాశుల్కం'లోని గిరీశం ఆషాఢభూతికి ఏమీ తీసిపోయే రకం కాదు. కాకుంటే, అతగాడు గురుత్వం వెలగబెట్టాడు. గిరీశం శిష్యరికంలో వెంక టేశానికి చుట్ట కాల్చడం పట్టుబడిందే గాని, చదువు ఒంటబట్టలేదు.

అయితే, మన దేశంలో వివిధ రంగాల్లో రాణించిన గురువులు, గురువులకు గర్వకారణంగా నిలిచిన శిష్యులు ఎందరో ఉన్నారు. సాహితీరంగంలో తమదైన ముద్రవేసిన గురుశిష్యులు కొందరు ఇప్పటికీ ప్రస్తావనల్లోకి వస్తుంటారు. అటువంటి గురుశిష్యుల్లో మొదటగా చెప్పుకోవల సిన వారు %--% తిరుపతి వేంకట కవుల్లో ఒకరైన చెళ్లపిళ్ల వేంకటశాస్త్రి, ఆయన శిష్యుడు విశ్వనాథ సత్యనారాయణ.

వారిద్దరూ అరుదైన గురుశిష్యులు. పాండితీ ప్రాభవంలోను, కవన శైలిలోనూ ఇద్దరూ ఇద్దరే! చెళ్లపిళ్లవారి గురించి విశ్వనాథ ఒక చమత్కార పద్యం చెప్పారు. అది: 'అల నన్నయకు లేదు తిక్కనకు లేదా భోగ మస్మాదృశుం డలఘుస్వాదు... బ్రాహ్మీమయమూర్తి శిష్యు డైనా డన్నట్టి దావ్యోమపే శలచాంద్రీ మృదుకీర్తి చెళ్లపిళవంశస్వామి కున్నట్లుగన్'. నన్నయకు, తిక్కనకు తన వంటి శిష్యులెవరూ లేరని, తన గురువైన చెళ్లపిళ్ల వారికే ఆ వైభోగం, కీర్తి దక్కాయని సగర్వంగా చెప్పుకున్నారు విశ్వనాథ. అధ్యాపక వృత్తిలో కొనసాగిన విశ్వనాథకు ఎందరో ప్రత్యక్ష శిష్యులే కాకుండా, మరెందరో పరోక్ష శిష్యులూ ఉన్నారు.

విశ్వనాథను శ్రీశ్రీ 'కవికుల గురువు'గా ప్రస్తుతించడమే కాదు, 'తెలుగువాళ్ల గోల్డు నిబ్బు'గా అభివర్ణించారు. ఒకానొక సందర్భంలో 'నా వంటి కవి మరో వెయ్యేళ్ల వరకు పుట్టడు' అని విశ్వనాథ అన్నారు. దీనికి ప్రతిస్పందనగా శ్రీశ్రీ 'నిజమే! వారు పుట్టి వెయ్యేళ్లయింది' అని వ్యాఖ్యానించడం ఒక వైచిత్రి. తొలినాళ్లలో శ్రీశ్రీపై విశ్వనాథ ప్రభావం ఉండేది. తర్వాతికాలంలో అబ్బూరి రామకృష్ణారావు శ్రీశ్రీపై ఎనలేని ప్రభావం చూపారు.

అబ్బూరి వద్ద శ్రీశ్రీ నేరుగా తరగతిలో పాఠాలు నేర్చుకోకపోయినా, వారిద్దరిదీ గురుశిష్య సంబంధమే! సాహితీ లోకంలో మెరికల్లాంటి శిష్యులను తయారుచేసిన మరో గురువు పుట్టపర్తి నారాయణాచార్యులు. రాచమల్లు రామచంద్రారెడ్డి, నరాల రామారెడ్డి వంటి ఉద్దండులు ఆయన శిష్యులే! ఇక భద్రిరాజు కృష్ణమూర్తి భాషాశాస్త్ర ఆచార్యులుగా సుప్రసిద్ధులు. బూదరాజు రాధాకృష్ణ, చేకూరి రామారావు, తూమాటి దొణప్ప వంటి శిష్యులను ఆయన తీర్చిదిద్దారు.

# శేషశయనా.. అనంత పద్మనాభ



శ్రీ మహావిష్ణువు 108 దివ్యదేశాల్లో అత్యంత ముఖ్యమైన క్షేత్రం తిరువనంతపురంలోని శ్రీ అనంతపద్మనాభ స్వామి ఆలయం. పాలకడలిలో శేషపాన్పుపై పవళించిన ఆ చిద్విలాసమూర్తి మహారూపాన్ని ఇక్కడ వీక్షించవచ్చు. పద్మాన్ని నాభి యందు కలిగిన వాడు కాబట్టే ఆ పురుషోత్తముడిని పద్మనాభుడిగా పిలుస్తాం. శ్రీఅనంత పద్మనాభస్వామి ఆలయంలో వెలువడిన సంపద యావత్ ప్రపంచదృష్టిని ఆకర్షించింది. లక్షల కోట్లు విలువచేసే సంపదతో స్వామివారు ప్రపంచంలోనే అత్యంత ఐశ్వర్యమూర్తిగా అవతరించారు. అనంతమంటే అంతు లేనిదని అర్థం. అంత సంపదను వందలసంవత్సరాలుగా ఆలయంలో నిక్షిప్తం చేసుకున్న ఆ స్వామి నిజంగా అనంతుడే. లోకంలో సంభవించే విపత్తులను అడ్డుకునేందుకు ఆ పరంధాముడు పలు అవతారాలు ఎత్తి శిష్టరక్షణ, దుష్టశిక్షణ చేశాడు. ఆర్తితో పిలిస్తే భక్తులను ఆదుకుంటారు. అనంతమైన ఆ పరమాత్ముడు స్వయంగా వెలసిన క్షేత్రమే శ్రీఅనంత పద్మనాభక్షేత్రం. ఈ ఆలయ ప్రస్తావన పలు పురాణాల్లో, ఇతిహాసాల్లో ఉంది. బలరాముడు ఆలయాన్ని సందర్శించి పూజలు చేసినట్టు శ్రీమద్ భాగవతం తెలుపుతోంది. స్వామివారి మహత్యాన్ని పేర్కొంటూ 12 మంది ఆళ్వారుల్లో ఒకరైన నమ్మళ్వారు అనేక రచనలు చేశారు. కలియగం ప్రారంభమైన రోజున ఈ ఆలయ నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్టు తెలుస్తోంది. అయితే ఈ ఆలయ చరిత్రపై కచ్చితమైన సమాచారం లేదు. వేల సంవత్సరాల నుంచి ఆలయం నిత్యపూజలు అందుకున్నట్టు ఆలయానికి చెందిన రికార్డులు వెల్లడిస్తున్నాయి.

**అనంతశయన మహత్య** అనంతపద్మనాభుడు ఎలా ప్రత్యక్షమయ్యాడు అన్న దానిపై అనంతశయన మహత్య గ్రంథం వివరాలను తెలుపుతోంది. కొన్ని వేల సంవత్సరాల క్రితం దివాకరముని అనే విష్ణు భక్తుడు ఉండేవాడు. నిత్యం విష్ణునామ సంకీర్తనతో ఆయన నిమగ్నమయి ఉండేవాడు. ఒకరోజు భగవానుడు ఆయనకు బాలుని రూపంలో ప్రత్యక్షమయ్యాడు. ముద్దులొలికే ఆ పిల్లవాడిని చూసిన దివాకరుడు తన నివాసంలో ఉండాలని కోరాడు. అయితే ఆ పిల్లవాడు సాక్షాత్తు పరమాత్ముడే అన్న అంశాన్ని ముని గుర్తించలేకపోయారు. దీనిపై స్పందించిన చిన్నారి తాను చేసే పనులకు ఎలాంటి అడ్డుచెప్పకూడదని ఒకవేళ చెబితే వెళ్లిపోతానని నిబంధన పెడుతాడు. కొన్నిరోజులకు పిల్లవాడు చేసే అల్లరి ఎక్కువయింది. ఒకనాడు ముని తపోదీక్షలో ఉండగా సాలగ్రామాలను తీసుకువచ్చిన స్వామి అతని నోటిలో వేస్తాడు. దీంతో మునికి తపోభంగమైంది. పిల్లవాడిపై పట్టరాని కోపం ప్రదర్శిస్తాడు. పిల్లవాడు వెంటనే అదృశ్యమవుతూ తనను తిరిగి చూడాలంటే అనంతన్‌కాడు దగ్గరకు రమ్మని చెబుతాడు. సాక్షాత్తు శ్రీమన్నారాయణుడే తన నివాసంలో బాలుడిగా వున్న అంశాన్ని దివాకరముని గుర్తిస్తాడు. వెంటనే స్వామిని అన్వేషిస్తూ సముద్రతీరప్రాంతానికి చేరుకుంటాడు. అక్కడ వున్న భారీ వృక్షం నేలపై పడి శ్రీమహావిష్ణువుగా రూపాంతరం చెందింది. స్వామివారు భారీ రూపంగా దర్శనమిచ్చారు. అనంతుని దర్శనంతో అమితానందం చెందిన దివాకరముని అంతటి పెద్ద రూపాన్ని వీక్షించలేనని ప్రార్థించడంతో యోగదండం కంటే మూడింతలు పెద్దగా మారిపోయారు. స్వామిని కనులారా వీక్షించిన ముని స్వామికి ఒక టెంకాయలో మామిడికాయను వుంచి ప్రసాదంగా ఇస్తారు. ఇప్పటికీ ఈ పూజా విధానం ఆలయంలో కొనసాగుతుండటం విశేషం. ఈ క్షేత్రానికి సంబంధించి మరో కథ కూడా ప్రాచుర్యంలో వుంది. నంబూద్రి సన్యాసి వివమంగళ స్వామియార్ అనే విష్ణుభక్తుడికి కూడా అనంతుడు ఇలానే దర్శనమిచ్చినట్టు తెలుస్తోంది.

**రాజులైనప్పటికీ స్వామికి దాసులే** తిరువనంతపురం ట్రావెన్‌కోర్ రాజులు ఏలుబడిలో ఉండేది. తిరువనంతపురం పేరు కూడా అనంత పద్మనాభుడి మీదుగా రావడం విశేషం. ట్రావెన్‌కోర్ రాజులు స్వామివారికి భక్తులు. తమను తాము ఏనాడు పాలకులుగా వారు ప్రకటించలేదు. పద్మనాభుడికి దాసుడిగా ప్రకటించుకొని అనంతునిపై వున్న అచంచలమైన భక్తిని చాటుకున్నారు. తొలినాళ్లలో ఆలయాన్ని విస్తరించేందుకు రాజా మార్తాండవర్మ ఇతోధికంగా కృషి చేశారు. ఆయన హయాంలోనే మూరజపం, భద్రదీపం అనే పూజా కార్యక్రమాలను ప్రవేశపెట్టారు. అనంతరం వారి వంశంలో వచ్చిన పాలకులు కూడా స్వామివారి దాసులుగా ఉండి అనంతమైన సంపదను పరిరక్షించారు.

**మూలవిరాట్టును మూడు ద్వారాల్లో నుంచి దర్శించాలి :** స్వామివారి మూలవిరాట్టును ఒక ద్వారం నుంచి మనం వీక్షించలేం. పెద్ద విగ్రహం కావడంతో తలను, చేతిని, పాదాలను వేర్వేరు ద్వారాల నుంచి వీక్షించాలి. రాజా మార్తాండవర్మ పాలనా సమయంలో వేల సాలగ్రామాలతో స్వామివారి విగ్రహాన్ని ప్రతిష్టించారు. ఆ రోజుల్లో 4వేల శిల్పకారులు, 6వేలమంది కార్మికులు, నూరు ఏనుగులు ఆరునెలల పాటు శ్రమించి ఆలయంలోని పలు కళాకృతులను ఏర్పాటుచేసినట్టు తెలుస్తోంది.

**అనంతమైన సంపదకు రక్షకులు** కొంతకాలం క్రితం ఆలయంలోని నేలమాళిగల్లో లభించిన అనంతమైన సంపదకు ట్రావెన్‌కోర్ పాలకులు సంరక్షకులుగా వుంటున్నారు. వెల కట్టలేని నిధుల రాశిని స్వామివారికి అర్పించి తరతరాలుగా వాటిని సంరక్షిస్తున్నారు. ఇప్పటికీ ఒక గదిని ఇంకా తెరవలేదు. నాగబంధనం వేసివుండటంతో తెరవడం సాధ్యం కాదని పండితులు పేర్కొంటున్నారు. ఈ గదిలో ఎంత సంపద వుంటుందో ఆ అనంతునికే తెలిసిన రహస్యం.

**ఆలయ ప్రాంగణం :** అనంతుని ఆలయప్రాంగణంలో అనేక మందిరాలు ఉన్నాయి. మహాశివునికి ఒక మందిరం వుండటం శివ, కేశవ బంధాన్ని చెబుతుంది. గణపతి మందిరం, యోగ నరసింహస్వామి గుడి, ఆంజనేయస్వామి ఆలయం, ఒట్టకల్ మండపం, అభిశ్రావణమండపం, కులశేఖర మండపం, శ్రీ బలిప్పుర ప్రదక్షిణ మార్గం, తిరువంబడి కృష్ణస్వామి మందిరం.. తదితర వాటిని వీక్షించవచ్చు. ఆలయంలోని కుద్యకళ ఆకట్టుకుంటుంది.

**ఎలా చేరుకోవాలి**

కేరళ రాజధాని తిరువనంతపురం. ఈ నగరానికి దేశంలోని అన్ని ప్రాంతాల నుంచి రవాణాసౌకర్యాలున్నాయి. తిరువనంతపురం రైల్వేస్టేషన్‌లో దిగి ఆలయాన్ని చేరుకోవచ్చు. తిరునంతపురం విమానాశ్రయంలో దిగి ప్రైవేటు వాహనాల ద్వారా ఆలయం సందర్శించుకునే సౌకర్యముంది.

# మలబద్ధకం తొలగించుకోండి



మలబద్ధకం చాలా ఇబ్బంది కలిగించే సమస్య. పైగా ఇటీవలి కరోనా కాలంలో చాలామంది 'వర్క్ ఫ్రమ్ హోమ్' ప్రాతిపదికన పనిచేస్తున్నందున ఈ కేసుల సంఖ్య పెరిగే అవకాశాలూ ఎక్కువ. గతంలో ఆఫీసు వరకు ప్రయాణం చేసేందుకు అవసరమైన కదలికలు కూడా ఇటీవల లేకపోవడంతో ఈ సమస్య మరింతగా కనిపిస్తున్నట్లు ఇటీవల హాస్పిటల్స్‌కు వచ్చే కేసుల సంఖ్యను బట్టి తెలుస్తోంది. ఈ నేపథ్యంలో మలబద్ధకం సమస్యకు కారణాలూ, నివారణ సూచనలను తెలుసుకుందాం.పిల్లల్లోనైనా, పెద్దల్లోనైనా విరేచనం సాఫీగా కాకపోవడమో లేదా ముక్కి ముక్కి అతి కష్టమ్మీద వెళ్లాల్సిరావడమో జరుగుతుంటే అది మలబద్ధకంగా పరిగణించవచ్చు. కొంతవుంది తమకు రోజూ విరేచనం కావడం లేదు కాబట్టి ఈ సమస్య ఉందని అనుకుంటారు. అయితే విసర్జన ప్రక్రియ అందరిలోనూ ఒకేలా ఉండదు. అందరిలోనూ తప్పనిసరిగా రోజూ విరేచనం అయి తీరాలన్న నియమం లేదు. కనీసం వారంలో మూడుసార్లు మలవిసర్జన చేయడంలో సమస్య ఎదురుకావడంతో పాటు ఆ ప్రక్రియ చాలా కష్టంగా జరుగుతుంటే దాన్ని మలబద్ధకం అనుకోవచ్చు. చాలా సందర్భాల్లో ఇది అంత తీవ్రమైన సమస్య కాదు. అయితే సమస్య తీవ్రత చాలా ఎక్కువగా ఉంటే తప్పక డాక్టర్‌ను సంప్రదించి చికిత్స తీసుకోవాలి.

**నివారణ ఇలా...**

కొన్ని జీవనశైలి మార్పులతో మలబద్ధకాన్ని సమర్థంగా నివారించు కోవచ్చు. అందుకు ఉపయోగపడే కొన్ని సూచనలివి... జామ పండ ును గింజలతోనే తినేయండి. ఆ గింజలు మోషన్ ఫ్రీగా అయ్యేలా సహా యపడతాయి. ప్రతిరోజూ వెజిటబుల్ సలాడ్స్ (క్యారట్, బీట్‌రూట్, టొమాటో, కీర దోసకాయ, ఉల్లిని ముక్కలుగా చేసి పచ్చిగా) తినండి. మీరు తీసుకునే ఆహారంలో తాజా పండ్లు (జావు, ఆరెంజ్, బొప్పాయి. ఆపిల్ వంటివి) ఎక్కువగా తీసుకోండి. నీటిపాళ్లు ఎక్కువగా ఉంటే పండ్లు తినండి. మొలకెత్తిన గింజలు (స్ప్రౌట్స్) ఎక్కువగా తీసుకుంటే మలబద్ధ కం తగ్గుతుంది. పొట్టుతో ఉన్న ధాన్యాలు (జొన్న, రాగి), పొట్టుతో ఉండే గోధుమలు, ముడిబియ్యం, పొట్టుతోనే ఉండే పప్పుధాన్యాలు వంటివి తీసుకోవడం వల్ల కూడా మలబద్ధకాన్ని నివారించవచ్చు. చివరగా.. రోజూ క్రమం తప్పకుండా వ్యాయామం చేయండి. అయితే సమస్య తీవ్రంగా ఉన్నవారు మాత్రం డాక్టర్‌ను కలిసి దానికి కారణాలు కనుగొని, దానికి అనుగుణంగా తగిన మందులు వాడాల్సి ఉంటుంది.

**మలబద్ధకానికి కారణాలు...** ఆహారపరమైనవి: మనం తీసుకునే ఆహారంలో తగినన్ని పీచుపదార్థాలు లేకపోవడంతో పాటు... ఎక్కువ కొవ్వు పదార్థాలు ఉండే ఆహారం (అంటే... వెన్న, నెయ్యి, మాంసం అందునా రెడ్‌మీట్ వంటివి) ఎక్కువగా తీసుకోవడం. ద్రవాహారం తక్కువగా తీసుకోవడం వల్ల: మనం తీసుకునే పదార్థాలలో నీళ్లు, పళ్లరసాలు వంటి ద్రవాహారం తక్కువగా ఉండటం. ద్రవాహారం ఎక్కువగా ఉంటే అది పేగుల కదలికలను ప్రేరేపించి విరేచనం సాఫీగా అయ్యేలా చేస్తుంది. సాధారణానికి భిన్నమైన పరిస్థితుల్లో : కొందరు మహిళలకు గర్భధారణ సమయంలో హార్మోన్ల ప్రభావంతో మలబద్ధకం రావచ్చు. మరికొందరిలో ప్రయాణ సమయంలో తమ ఆహారపు అలవాట్లు మారినందువల్ల కూడ ఈ సమస్య రావచ్చు. ఇరిటబుల్ బవెల్ సిండ్రోమ్ (ఐబీఎస్): ఈ సమస్య ఉన్నవారిలో పేగుల కదలికలు ప్రభావితమై మలబద్ధకం ఉండవచ్చు. అయితే ఇది ఏరకంగానూ ప్రమాదకరమైన పరిస్థితి కాదు. కాబట్టి ఆందోళన అక్కర్లేదు. మరికొన్ని రుగ్మతల్లోనూ : సాధారణంగా నరాలకు సంబంధించిన వ్యాధులు, ఎండోక్రైన్ రుగ్మతలు వంటివి వచ్చినప్పుడు కూడా మలబద్ధకం రావచ్చు. మందులు: కొన్ని రకాల నొప్పి నివారణ మందులు, యాంటాసిడ్స్, యాంటీ డిప్రెసెంట్స్, ఐరన్ సప్లిమెంట్స్, మూర్ఛవ్యాధికోసం తీసుకునే యాంటీ ఎపిలెప్టిక్ డ్రగ్స్ తీసుకునేవాళ్లలో పేగుల కదలికలు బాగా మందగించి మలబద్ధకం రావచ్చు. వ్యాయావుం లేకపోవడం: దేహానికి కదలికలు తగినంతగా లేకపోవడం లేదా వ్యాయామం చేయకపోవడం వల్ల పేగుల కదలికలు మందకొడిగా ఉంటాయి. దాంతో ఎక్కువసేపు పడకపైనే ఉండేవారికి లేదా కూర్చునే ఉండేవారికి మలబద్ధకం వచ్చే అవకాశాలెక్కువ.

**కరోనా కత్తికి డెంగీ డాలు!** అంతా మన మంచికే' అన్నది మనందరికీ తెలిసిన ఓ తెలుగు సామెత. 'ఎవరికైనా డెంగీ వచ్చిందనుకోండి. అది మంచికెలా అవుతుం'దంటూ గతంలో ఎవరైనా వాదిస్తే... గద్దిస్తే అప్పట్లో మనం చెప్పగలిగేదేమీ ఉండేది కాదు. కానీ ఇప్పుడా సామెతకు సైతం తార్కాణాలున్నాయి! అందునా కరోనా... డెంగీల ఉదాహరణలతో!! ఇదే విషయాన్ని డ్యూక్ యూనివర్సిటీకి చెందిన ఓ ప్రొఫెసర్ గట్టిగా చెబుతున్నారు. పెద్దలు చెప్పే సామెతల్లో చాలా సందర్భాల్లో విశ్వజనీన వాస్తవాలు ఉంటాయని ఆ యూనివర్సిటీకి చెందిన ప్రొఫెసర్ మైగుల్ నికోలెలిస్ మాటల ఆధారంగా మరోమారు నిర్ద్వంద్వంగా రుజువైంది. బ్రెజిల్‌లో నిర్వహించిన అధ్యయనాల ఫలితంగా ఆయన చెబుతున్న వాస్తవం ఏమిటంటే... గతంలో ఓసారి డెంగీ వ్యాధి వచ్చి తగ్గిన వారిలో కరోనా వైరస్ పట్ల వ్యాధి నిరోధకత ఉంటుందట.చాలావరకు లేకపోయినా ఎంతో కొంత మాత్రం తప్పనిసరిగా ఉంటుందంటున్నారు

ప్రొఫెసర్ నికోలెలిస్. ఆయన పరిశీలన ప్రకారం... గతంలో డెంగీ వచ్చిన వారి శరీరాల్లో వృద్ధిచెందిన యాంటీబాడీస్ కారణంగా ఈసారి కరోనా సోకినప్పుడు వ్యాధి తీవ్రత పెద్దగా లేదనీ, చాలా మరణాలు కూడా నివారితమయ్యాయని కూడా ఖండితంగా చెబుతున్నారాయన. డెంగీ విస్తృతంగా వచ్చిన ప్రదేశాల్లో కరోనా తీవ్రత తక్కువగా ఉండటాన్ని కూడా ఆయన గుర్తించారు. డెంగీ కలగజేసే ఫ్లావీ వైరస్‌కీ... కరోనా వైరస్‌కూ కొంత సారూప్యం ఉండటం వల్ల ఇలా జరుగుతోందని ఆయన వివరించారు. గతంలో డెంగీ వచ్చి తగ్గినవారికి ఇది కొంతమేర శుభవార్తే కదా!

ప్రజాప్రశ్న

హైదరాబాద్, సోమవారం 4, సెప్టెంబర్ 2023

# ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో పాల్గొన్న బండారి లక్ష్మారెడ్డి




ఉప్పల్ (ప్రశ్న న్యూస్) హబ్సిగూడ డివిజన్ రామ్ రెడ్డి నగర్ లో రామ్ రెడ్డి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో పాల్గొన్న ఉప్పల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి, ఈ సందర్భంగా బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ కాలనీలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని బి ఎల్ ఆర్ దృష్టికి తీసుకెళ్లగా వారి పరిష్కార దిశగా కృషి చేస్తా అని హామీ ఇచ్చారు.సమావేశం అనంతరం ఉప్పల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి ని కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గంధం నాగేశ్వర్ రావు, కాలనీవాసులు సత్యనారాయ ణ గౌడ్, వెంకన్న, సాగర్, నర్సింహా రెడ్డి,మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ ని ప్రశ్నిస్తే బహిష్కరిస్తారా

**: ఇల్లిటం నరసింహారెడ్డి**

**పార్టీలో కార్యకర్తలకు విలువలేదు ఎదుగుదలలేదు**

**ఎన్ వి ఎస్ ఎస్ చెప్పిందే ఉప్పల్ బిజెపి పార్టీలో వేదం**

**ప్రశ్నించే నాయకుడికి పార్టీలో ఎదుగుదల లేదు**

**కార్యకర్తలకు నాయకులకు ఆయన చేసింది ఏమీ లేదు**



ఉప్పల్ (ప్రశ్న న్యూస్) బిజెపి పార్టీలో ఎలాంటి తప్పు చేయకుండా నా ఎదుగుదలను చూసి ప్రశ్నించే గొంతుకనవుతున్నానని ఓర్వలేక బిజెపి పార్టీ నుంచి బహిష్కరించినందుకు బిజెపి డివిజన్ అధ్యక్షుడు వెంకట్ రావు కు ఎలాంటి అర్హత లేదని బిజెపి పార్టీ ఉప్పల్ నియోజకవర్గం అధికార ప్రతినిధిగా ఉన్న నేను డివిజన్ అధ్యక్షుడు ఎలా నన్ను పార్టీ నుండి బహిష్కరిస్తాడని పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్న కొంతమంది నాయకులను ప్రోత్సహిస్తూ ఉప్పల్ నియోజకవర్గంలో బిజెపి పార్టీని కనుమరుగు అయ్యేలా కొంతమంది చేస్తున్నారని పార్టీని పార్టీ కార్యకర్తలు పట్టించుకోని బిజెపి పార్టీ ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ ని ప్రశ్నించినందుకు నాపై బహిష్కరణ వేటు వేశారని ఉప్పల్ బిజెపి పార్టీ మాజీ అధికార ప్రతినిధి ఇల్లిటం నరసింహారెడ్డి అన్నారు. నాపై అర్హత వేటు వేసే అధికారము డివిజన్ అధ్యక్షుడికి ఉంటుందా అని ప్రశ్నించారు. క నేను చేసిన తప్పులు ఏమిటో నాకు తెలుపకుండా పార్టీ నుంచి షోకాస్ నోటీసు ఇవ్వకుండా నన్ను పార్టీ నుంచి ఎలా బహిష్కరిస్తారని ప్రశ్నించారు. 2014 అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగుదేశం బిజెపి పార్టీ ఉమ్మడి అభ్యర్థిగా ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ ని గెలిపించుకునే దాంట్లో నా పాత్ర ఉందని ఎన్ఎస్ఎస్ ప్రభాకర్ గెలిచాక పార్టీ నాయకులకు గాని కార్యకర్తలకు గాని ప్రజలకు గాని చేసింది ఏమీ లేదని దోచుకొని దాచుకున్నాడే తప్ప కార్యకర్తలు ఆయన ఇంటికి వెళ్తే చాయ్ కానీ నీళ్లు కానీ ఇవ్వని ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ ఈరోజు నేను ప్రశ్నించే గొంతుకొని అయినందుకు నన్ను పార్టీ నుంచి సస్పెండ్ చేయించారని నరసింహారెడ్డి అన్నారు. బిజెపి అధిష్టానం ఏ పిలుపునిచ్చిన కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశానని పార్టీ బలోపేతానికి కృషి చేశానని గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేషన్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థిని రామంతపూర్ లో గెలిపించుకోవడంలో కీలకపాత్ర పోషించామని నాలాంటి నాయకుడు పార్టీలో ఎదుగుతున్నాడని ఓర్వలేకనే కొంతమంది నాయకులు నాపై కక్ష కట్టి నన్ను పార్టీలో నుంచి బహిష్కరణ వేటు వేయించారని ఇది ఎంతవరకు న్యాయమని పార్టీ హై కమాండ్ కు వారి పై ఫిర్యాదు చేస్తానని ఈ సందర్భంగా అన్నారు. ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ ఎన్నికల్లో ఓటమి తర్వాత కార్యకర్తలను కానీ నాయకులను గాని పట్టించుకోలేదని ఉప్పల్ నియోజకవర్గం బిజెపి పార్టీ అభివృద్ధిలో పాలుపంచుకున్నాడా కార్యకర్తలని ఎక్కడైనా పార్టీలో చేయించుకున్నారా, ఉప్పల్ నియోజకవర్గంలో ఏ నాయకుడిని ఎదగనీయకుండా తానే ఏక చక్రాధిపత్యంగా ఉండాలని పార్టీలో ఎవరు ప్రశ్నించిన వారిని ఎదగనీయకుండా చూసే ఘనత ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ కే దక్కుతుందని అన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో సరైన అభ్యర్థికి ఉప్పల్ నియోజకవర్గంలో అధిష్టానం ఎమ్మెల్యేగా అవకాశం ఇయ్యాలని ఎమ్మెల్యేగా ఉండి ఓడిపోయి డిపాజిట్లు కూడా రాని నాయకుడికి మళ్ళీ బిజెపి పార్టీ అధిష్టానం సీటును కేటాయిస్తే ఓడిపోక తప్పదని కార్యకర్తల సమావేశంలో నేను పార్టీలో జరుగుతున్న విషయాలను కూలంకుషంగా చర్చించి ప్రశ్నించినందుకే నాపై పార్టీలో బహిష్కరణ వేటు వేశారని ఈ సందర్భంగా అన్నారు. రానున్న రోజుల్లో నా యొక్క కార్యాచరణ ప్రకటించి బిజెపి పార్టీలో కార్యకర్తలకు జరుగుతున్న అన్యాయాలపై పార్టీ అధిష్టానానికి ఫిర్యాదు చేస్తానని తెలిపారు. నియోజకవర్గంలో కార్యకర్తలు నాయకులు బిజెపి పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పార్టీలో కొనసాగుతున్నారే తప్ప ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ ను చూసి ఎవరు పార్టీలో ఉంటలేరని ఆయన అభివృద్ధి చేశానని పదేపదే చెప్పుకుంటాడే అభివృద్ధి చేసిన ఎమ్మెల్యే అయితే నియోజకవర్గ ప్రజలు డిపాజిట్లు రాకుండా ఎందుకు చేశారని ప్రశ్నించారు. ఇప్పటికైనా నియోజకవర్గ కార్యకర్తలు కఠిన నిర్ణయాలు తీసుకుంటే తప్ప బిజెపి పార్టీ ఉప్పల్ నియోజకవర్గం లో అభివృద్ధి చెందని ప్రశ్నిస్తేనే నాయకుడు అవుతాడని ప్రశ్నించకపోతే బానిసలుగా ఉండిపోతారని ఈ సందర్భంగా నరసింహారెడ్డి అన్నారు.

# టికెట్ ఎవ్వరికి వచ్చిన సరే గెలుపు మాత్రం బి ఆర్ సే

**కొల్చారం మండలం మాజీ యువజన**

**అధ్యక్షుడు ముత్యం గారి ప్రవీణ్**



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ ) నర్సాపూర్ శాసనసభ్యులు గా పోటీ పడుతున్న సిట్టింగ్ ఎమ్మెల్యే మదన్ రెడ్డి రాష్ట్ర మహిళా కమిషన్ చైర్పర్సన్ వాకిటి సునీత లక్ష్మారెడ్డి ఎవరికి వచ్చిన సరే గెలుపు మాత్రం నర్సాపూర్ గడ్డ పైన బిఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయం అని ఆశ వ్యక్తం చేసిన కొల్చారం మండలం బిఆర్ఎస్ మాజీ పార్టీ మండల యువజన అధ్యక్షుడు ముత్యం గారి ప్రవీణ్ తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నర్సాపూర్ టిక్కెటు సునీత రెడ్డికి మదన్ రెడ్డికి ఎవరికి ఇచ్చిన సరే గెలుపు మాత్రం బిఆర్ఎస్ పార్టీని గెలుపు ఎవరు ఏమనుకున్నా కానీ నర్సాపూర్ నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత బిఆర్ఎస్ పార్టీ దే బిఆర్ఎస్ పార్టీకి ఎవరు ఎదురొచ్చినా కానీ గెలుపు మాత్రం బి ఆర్ ఎస్ జెండా ఎగరడం ఖాయమని కొల్చారం మండలం బిఆర్ఎస్ పార్టీ మండల మాజీ యువజన అధ్యక్షుడు ముత్యం గారు ప్రవీణ్ తెలిపారు ముఖ్యమంత్రి కేసీఆర్ నర్సాపూర్ నియోజకవర్గంలో ఎవరికి టికెట్ ఇచ్చినా సరే మా శాయశక్తులతో గెలిపించుకొని నర్సాపూర్ అభివృద్ధిలో పదంలో దూసుకుపోయి నర్సాపూర్ కు మరెన్నో సంక్షేమ పథకాలను తీసుకొచ్చి మరెన్నో అభివృద్ధి పనులను చేసుకొని మరింత అభివృద్ధి చేసుకోవడానికి నర్సాపూర్ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తలు అభిమానులు ప్రతిపక్ష నాయకులు మాట నమ్మకుండా అభివృద్ధి ఓటు వేయాలని కొల్చారం మండలం యువజన మాజీ అధ్యక్షుడు ముత్యం గారి ప్రవీణ్ వేడుకున్నారు నర్సాపూర్ నియోజకవర్గ అభివృద్ధి చెందాలనుకుంటే బిఆర్ఎస్ పార్టీతో సాధ్యమని వారు తెలిపారు.

# కాంగ్రెస్ నాయకులు సోనియా గాంధీ పై ప్రమాణం చేయాలి

**ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం లో తెలంగాణ ప్రభుత్వం భాగస్వామ్యం ఉంది.**

**రైతులకు,బీడీ కార్మికులకు,దళితులకు అండగా కెసిఆర్ సర్కార్**

**కాంగ్రెస్ నాయకులు మద్యం తాగమని సోనియా పై ప్రమాణం చెయ్యాలి**

**ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**

**జిల్లాకేంద్రం లో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో ఎమ్మెల్యే సంజయ్ ప్రెస్ మీట్.**



జగిత్యాల్ (ప్రశ్న న్యూస్) రాష్ట్రంలో4 వేల కోట్ల ఇందిరమ్మ ఇంటి పెండింగ్ బిల్లులను కట్టింది కేసీఆర్ ప్రభుత్వం కాదా,ఒక్కో ఇందిరమ్మ ఇంటి నిర్మాణ రుణన్ని తెలంగాణ ప్రభుత్వం 25 వేలు కట్టింది వాస్తవం కాదా.ఇందిరమ్మ ఇండ్లలో ఓటు అడిగే హక్కు మాకే ఉంది.రైతు బంధు, రైతు రుణమాఫీ,రైతు బీమా తో రైతుల ను అదుకున్నాం మీకు రైతుల ఓటు అడిగే హక్కు లేదు.బీడీ కార్మికులను పెన్షన్ తో అదుకున్నాం, అడబిడ్డల ను ఓటు అడిగే హక్కు లేదు.దళితులకు దళిత బంధు ఇచ్చి అదుకున్నాం, అడబిడ్డల వివాహానికి ,కళ్యాణ లక్ష్మీ, షాది ముబారక్ ల తో అదుకున్నాం మహిళ ల ఓటు అడిగే నైతిక హక్కు లేదు అని అన్నారు .చేనేత కు ప్రభుత్వం ఇస్తున్న కృషి గతంలో లేనందువల్ల సిరిసిల్ల ను ఉరిసిల్ల అనలేదా,పేపర్ లలో రాలేదా. నేతన్నలని, గొల్ల కురుమ ,గౌడ కులన్నీ అదుకున్న ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వం కాదా అని అన్నారు.కాంగ్రెస్ నాయకులు అందరూ సోనియా గాంధీ మీద ఓటు పెట్టి మద్యం మానేయండి.మీరు కట్టించిన ఇందిరమ్మ ఇండ్ల లో కేసీఆర్ ప్రభుత్వం వాటా ఉంది.20వేల బీడీ కార్మికులకు ఇప్పటి వరకు1లక్ష70వేల వరకు వారీ ఖాతాల్లో జమ,రాష్ట్రము లో 12లక్షలు మంది ఆడబిడ్డల కళ్యాణ లక్ష్మి అమలు చేశాం.డబల్ బెడ్ రూం ఇండ్ల లో దళితులకు రిజర్వేషన్,మొదట కళ్యాణ లక్ష్మి పథకం దళితులకు అమలు,గృహ లక్ష్మి పథకం, రుణ మాఫీ కొంత కరోన వల్ల ఆలస్యం అయింది.4వేల కోట్ల తో ఇందిరమ్మ ఇళ్ల బ్యాంక్ ల రుణ మాఫీ చేసిన ఘనత కేసిఆర్ ది.కాంగ్రెస్ ఇందిరమ్మ ఇళ్లలో కేసిఆర్ భాగస్వామ్యం ఉంది.80శాతం మంది బిసి,ఎస్సీ,ఎస్టీ లకు రుణ మాఫీ, అన్ని కుల వృత్తులు అభివృద్ధికి కృషి చేసిన ప్రభుత్వం కెసిఆర్ ప్రభుత్వం అని తెలిపారు.మద్యం పై ప్రభుత్వం ఆధారపడి ఉందని అంటే ముందు కాంగ్రెస్ నాయకులు సోనియా గాంధీ పైన ప్రమాణం చేసి మద్యం మానేయాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, తదితరులు ఉన్నారు.

# ప్రజలే నా బలం నా బలగం ప్రజల కోసమే ఈ జీవితం

**-చివరి శ్వాస వరకు ప్రజలకు సేవ చేస్తా**

**-ప్రజలే నాకు బంధులువు, ఆప్తులు**

**-వైయస్సార్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బత్తిని విజయకుమార్**

**-బత్తిని విజయకుమార్ ఆధ్వర్యంలోఉచిత వైద్య మెగా శిబిరం**

**-ఊరు వాడ పల్లె పల్లెలో డాక్టర్ వైయస్సార్ చారిటబుల్ ట్రస్ట్ సేవలు నిర్వహిస్తాం**

**-గూడూరు నియోజకవర్గ సీనియర్ నాయకులు బత్తిని విజయ్ కుమార్ వెల్లడి**






నెల్లూరు బ్యూరో ( ప్రశ్న న్యూస్)జీవితాంతం ప్రజలకు సేవ చేస్తూ.అండగా ఉంటానని ప్రజలే నా బలం నా బలగం ప్రజల కోసమే జీవితం చివరి శ్వాస వరకు ప్రజలకు సేవ చేస్తూ ఉంటానని ఈజీవితం ప్రజల కోసమేనని ప్రజలే నాకు బంధువులు ఆప్తులని డాక్టర్ వైయస్సార్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వైసిపి సీనియర్ నాయకులు బత్తిన విజయ్ కుమార్ అన్నారు.తిరుపతి జిల్లా చిట్టమూరు మండలం మల్లం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో డాక్టర్ వైయస్సార్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం ఘనంగా నిర్వహించారు.గూడూరు నియోజకవర్గ సీనియర్ నాయకులు మరియు డాక్టర్ వైయస్సార్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బత్తిని విజయ్ కుమార్ ఆధ్వర్యంలో నెల్లూరు ఫిజీషియన్ డాక్టర్ రాజశేఖర్ రెడ్డి వైద్య నిపుణులు, డాక్టర్ శ్రీనివాసులు, డాక్టర్ అంశాల బాషా, పలువురు వైద్య సిబ్బందితో పేద ప్రజల కొరకు ఉచితంగా వైద్య శిబిరం నిర్వహించారు. పేద ప్రజల హృదయ నేత మా పెద్దాయన డాక్టర్ వైయస్సార్ రాజశేఖర్ రెడ్డి అభిమానిగా ఆయన అడుగుజాడల్లో నడిచిన నేను నా వంతు పేద ప్రజల కొరకు సహాయం చేయాలని ఆలోచనతో ఈ ట్రస్ట్ స్థాపించటం జరిగింది.13 ఏళ్లగా ఈ ట్రస్ట్ సేవా కార్యక్రమాలు చేస్తూ మీ ముందుకు వస్తున్న నేను భవిష్యత్తులో మరెన్నో సేవలతో మీ ముందుకు వస్తానని మీ ఆదర అభిమానాలు ఆశీస్సులు ఎల్లప్పుడు ఉండాలని కోరుకుంటూ అలాగే ఊరువాడ నిరుపేద ప్రజలకు సహాయం చేయడంలో వెనుకాడనని సభ ముఖంగా తెలియజేస్తున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి యువ నాయకుడు శ్రీహర్ష, వైయస్సార్ సిపి సీనియర్ నాయకులు దగ్గొలు సురేంద్రబాబు, మనీ యాదవ్, స్థానికు వైఎస్ఆర్సిపి నాయకులు చెన్నారెడ్డి బాబురెడ్డి, మాజీ జెడ్పిటిసి వంక రమణయ్య, వాకాడు వైఎస్ఆర్సిపి నాయకులు రవి, మరియు వైయస్సార్ సిపి నాయకులు ,కార్యకర్తలు ,మల్లం చుట్టుపక్కల గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విప్ గాంధీ నివాసంలో అంబరాన్నంటిన సంబరాలు

**- రాబోయే ఎన్నికలలో తమ పూర్తి మద్దతు ప్రకటించిన లింగంపల్లి సగర సంఘం**




శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) ప్రభుత్వ విప్ శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ శేరిలింగంపల్లి సగర సంఘం నాయకులు ప్రభుత్వ విప్ గాంధీ నివాసంలో మర్యాదపూర్వకంగా కలసి ఘనంగా సన్మానించారు. గాంధి కి మరోసారి బీఆర్ఎస్ పార్టీ టికెట్ రావడంతో శేరిలింగంపల్లి సగర సంఘం సభ్యులు ఆయన కార్యాలయంలో సన్మానించి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ సందర్భంగా ఆరెకపూడి గాంధీకి పూర్తి మద్దత్తు తెలిజెయడం జరిగింది. అత్యధిక మెజారిటీతో గెలుపుకు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర, సగర సంగం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పిడుగుపడి యువకుడి దుర్మరణం



సిరిసిల్ల( ప్రశ్న న్యూస్) ఆటవిడుపుగా స్నేహితులతో కలిసి క్రికెట్ ఆడెందుకు వెళ్లిన యువకుడు వర్షం పడుతుండడంతో ఓ చెట్టు కిందకి వెళ్లి నిలబడ్డాడు. అకస్మాత్తుగా పిడుగు పడడంతో యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. సిరిసిల్ల పట్టణం బివై నగర్ చెందిన పడిగే సతీష్ ఆదివారం ఉదయం తన స్నేహితులతో కలిసి క్రికెట్ ఆడెందుకు సిరిసిల్ల మున్సిపాలిటీ పరిధిలోని బోనాల ప్రాంతంలో ఉన్న మైదానానికి వెళ్ళాడు. వర్షం కురుస్తుండడంతో చెట్టు కింద నిలబడ్డాడు అకస్మాత్తుగా పిడుగు పడడంతో సతీష్ కుప్పకూలిపోయాడు. పక్కనే ఉన్న స్నేహితులు సిరిసిల్ల ఏరియా హాస్పిటల్ తీసుకు వెళ్తే అప్పటికే సతీష్ మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. ఈ ఘటన సిరిసిల్లలో విషాదాన్ని నింపింది.

**50వేల రూపాయల తక్షణ సహాయం అందించిన ప్రభుత్వం**

సిరిసిల్ల పట్టణానికి చెందిన పడిగే సతీష్ ప్రమాదవశాత్తు పిడుగుపాటు వలన మరణించారని విషయం తెలియగానే కలెక్టర్ అనురాగ్ జయంతి తక్షణ సహాయం కింద ప్రభుత్వం తరపున ఆర్థిక సహాయం అందించమని తెలుపగా సిరిసిల్ల తహశీల్దార్ మహమ్మద్ షరీఫ్ మోయినొద్దిన్ మృతుని కుటుంబ సభ్యులకు 50 వేల రూపాయలు అందించడం జరిగింది.

# చెట్టుకు ఉరేసుకొని యువకుడు ఆత్మహత్య



మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్) కొల్చారం మండలం చిన్న ఘనపూర్ గ్రామానికి చెందిన నర్సుపల్లి లక్ష్మణ్ (20) గ్రామ శివారులో చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు. ఐఎంఎల్ డిపోలో డ్రైవర్గా పనిచేస్తున్న లక్ష్మణ్ గ్రామానికి చెందిన మైనర్ బాలికను ప్రేమించాడు. వీరి ప్రేమను ఇరు కుటుంబాలు ఒప్పుకోలేదు సమాచారం. దాంతో మనస్థాపం చెందిన లక్ష్మణ్.. గొల్లగుట్ట అడవిలో చెట్టుకు ఉరేసుకున్నాడు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి విచారిస్తున్నారు.

# ఘనంగా కర్నె మురళి జన్మదిన వేడుకలు

**ఆశ్రమంలో వృద్ధులకు అన్నదానం**



కొత్తగూడెం (ప్రశ్న న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ సోషల్ మీడియా అధ్యక్షులు కర్నె మురళి జన్మదిన వేడుకలను కొత్తగూడెం టౌన్ బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు పోతురాజు రవి జ్యోతి అనాధాశ్రమంలో ఘనంగా నిర్వహించారు. ముందు కేక్ కట్ చేసి బిఆర్ఎస్ పార్టీ యూత్ సభ్యులకు తినిపించారు. అనంతరం ఆశ్రమంలో ఉన్న వారికి కర్నె మురళి దంపతుల చేతుల మీదుగా భోజనాలు పెట్టారు. రాబోయే రోజుల్లో కర్నె మురళి ప్రభుత్వ విప్, బిఆర్ఎస్ పార్టీ భద్రాద్రి జిల్లా అధ్యక్షులు, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు ఆశీస్సులతో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రావణ్ , సందీప్, షారుఖ్, సునీల్, కుమార్, వెంకటేష్, సంతోష్, ఈశ్వర్, సునీల్, అఖిల్, పవన్, దేవా, పవన్, డీజే నవీన్, సాయి, పవన్, మధు, కార్తీక్, లోకేష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఎవరికి దక్కేనో.?




**-ఎమ్మెల్యే టికెట్ రేసులో ఆ నలుగురు.?**
**- గూడూరు వైసిపి ఎమ్మెల్యే సీటుపై కొనసాగుతున్న ఉత్కంఠ.**
**-అభ్యర్థిత్వంపై ఎవరి ఆశలు వారివే**
**-తమ నేతకే వస్తుందంటూ అనుచరవర్గాలు ధీమా**
**-క్షేత్రస్థాయిలో స్పీడ్ పెంచిన ఆశావాహులు**
**-వైసీపీలో ఆ టికెట్ దక్కేది ఎవరికి.?**
**-ఎమ్మెల్యే రేసులో ఆర్డిఓ కిరణ్ కుమార్. ఎమ్మెల్సీలు.బల్లి కళ్యాణ్ చక్రవర్తి ,**
**- మేరిగ మురళీధర్,**
**- వైసిపి సీనియర్ నేత బత్తిన విజయ్ కుమార్**
**-జగనన్న మదిలో సీటు దక్కేది ఎవరికి**

నెల్లూరు బ్యూరో
( ప్రశ్న న్యూస్)













గూడూరు వైసిపి ఎమ్మెల్యే టికెట్ కోసం ఏడాది క్రితం నుంచి పావులు కదుపుతున్నారు. ఇప్పటికే ఎమ్మెల్యే వెలగపల్లి వరప్రసాదరావు కు మరో అవకాశం ఇవ్వాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వద్ద దరఖాస్తు చేసుకున్నారు. అయితే ఎమ్మెల్యే పై ఆరోపణలు ఉండడంతో ఎమ్మెల్యే టికెట్ ఈసారి లేదంటూ కరాకండిగా అధిష్టానం చెప్పినట్లు రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.టవర్ క్లాక్ నిర్మాణం కి ఎమ్మెల్యే తన సొంత డబ్బులు వెచ్చించి మరీ కట్టిస్తున్నారు.అలాగే కొన్ని మహనీయులవిగ్రహాలు కూడా తన సొంత డబ్బులు తో నిర్మిస్తున్నారు. త్వరలోనే నిర్మాణాలు పూర్తి చేసి గూడూరు ప్రజలకు అంకితం ఇస్తామని ఎమ్మెల్యే చెప్పిన మాట అందరికీ తెలిసిందే. ఈసారి ఎమ్మెల్యే టికెట్అయితే ఆయన కైనా లేకుంటే ఆయన తమనయుడి కైనా ఇవ్వాలన్నట్లు అధిష్టానాన్ని కోరినట్లు రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.వైసీపీలో గూడూరుఎమ్మెల్యే టికెట్ రేసులో కొత్తగా ఓ అధికారి పేరుతెరపైకి వచ్చింది. తిరుపతి జిల్లా చంద్రగిరి ఎమ్మెల్యే దగ్గర ఓఎస్డీ గా ఉన్న మీసాల.కిరణ్ కుమార్ ని కొన్ని అభివృద్ధి కార్యక్రమాలకోసం గూడూరు ఆర్డీఓ గా నియమించిన సంగతి తెలిసిందే.కిరణ్ కుమార్ ఆర్డీఓ గా వచ్చినప్పటి నుండి గూడూరు,వెంకటగిరి నియోజకవర్గాల్లో చాలా కష్టమైన ఎవరు పరిష్కారం చేయలేని కొన్ని సమస్యలు పరిష్కారానికి కృషి చేశారు.గూడూరు ఆర్డీవో కిరణ్ కుమార్ కు ఎమ్మెల్యే టికెట్ ఖాయమంటూ రాజకీయ విశ్లేషకులు,పార్టీ నాయకులు నియోజవర్గ ప్రజల నోట దాదాపు 80% ఆయనకే ఎమ్మెల్యే టికెట్ ఇస్తారంటూబలంగా వినిపిస్తుంది. ఆయన బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి గూడూరు నియోజకవర్గంలో అభివృద్ధి పై అడుగులు వేస్తూ ప్రజా సమస్యలు తీరుస్తూ, పేదలకు తోచిన సాయం చేస్తూ పేద విద్యార్థులకు ఆర్థిక సాయం అందిస్తూ వారిని ప్రోత్సహిస్తూ గూడూరు నియోజకవర్గ ప్రజల మనసుల్లో స్థానం సంపాదించుకున్నట్లు ప్రజలు బహిరంగనే చెబుతున్నారు.ఇటీవల భారీ వర్షాలకు కొన్ని గ్రామాలు మునిగిపోకుండా పీకల్లోతు నీళ్లల్లో వెళ్లి గ్రామాలు మునిగిపోకుండా ఆయన ప్రాణాలను పణంగా పెట్టి కాపాడారు. అలాగే తీరప్రాంతం లోని కొన్ని గిరిజన కుటుంబాలు వర్షాలకు దెబ్బతిని ఆపన్న హస్తం కోసం ఎదురు చూస్తున్న తరుణం లో నేనున్నాను అంటూ భరోసా ఇచ్చి, అక్కడే ఉండి వారికి దైర్యం చెప్పిన వ్యక్తి కిరణ్ కుమార్.గూడూరు మునిసిపల్ ప్రత్యేక అధికారి కూడా అయినకిరణ్ కుమార్ అక్కడ జరిగే అభివృద్ధి పనులలో తనకంటూ ప్రత్యేకంగా మార్క్ సంపాదించుకున్నారు.ఎన్నో సంవత్సరాలనుండి అభివృద్ధి కి ఆమడ దూరం లో వున్న కోట పట్టణం లో చాలా అభివృద్ధి పనులు ప్రారంభించి, అవి పూర్తయ్యే వరకు నిరంతరం పర్యవేక్షణ చేస్తున్న అభివృద్ధి ప్రధాత

ఆర్డీఓ కిరణ్ కుమార్. ఎన్నో

సంవత్సరాలనుండి కనీసం ఆధార్ కార్డు లేని గిరిజన కుటుంబాల కోసం ప్రత్యేకంగా ఆధార్ కేంద్రాలు ఏర్పాటు చేసిన ఘనత కిరణ్ కుమార్ ది. అంతేకాకుండా నియోజకవర్గం లోని ప్రజలు తమ సమస్యలు చెప్పుకోవడానికి, ఎంతో వ్యయం ఖర్చు చేసి రావాల్సి వస్తుందని తెలుసుకొని, వారందరి సమస్యలు పరిష్కారం కోసం ఒక వాట్సాప్ నెంబర్ ఏర్పాటు చేసి, తద్వారా సమస్యలు పరిష్కారం అయ్యేలా చూస్తున్న వ్యక్తి ఆర్డీఓ కిరణ్ కుమార్.ప్రతీ సోమవారం స్పందన కార్యక్రమం లో అర్జీలు ఇవ్వడానికి వచ్చే వారికోసం, ఉచితంగా అర్జీలు వ్రాసేందుకు వాలంటీర్లను ఏర్పాటు చేసిన ఘనత గూడూరు ఆర్డీఓ కిరణ్ కుమార్ ది. గూడూరు నియోజకవర్గం లో చాలా స్మశానాల అభివృద్ధికి శ్రీకారం చుట్టి, అవి త్వరగా పూర్తయ్యేలా చేస్తున్న వ్యక్తి గూడూరు ఆర్డీఓ కిరణ్ కుమార్.ఇలా చెప్పుకుంటూ ఈయన చేసిన అభివృద్ధి పనులు కూడా చాలా ఉన్నాయి. ఈయన కి ప్రభుత్వ పెద్దల ఆశీస్సులు ఉన్నట్లు, ఈయన కూడా గూడూరు ఎమ్మెల్యే టికెట్ కోసం తనదైన శైలి లో ప్రయత్నం చేస్తున్నట్లు సమాచారం.బరిలో బల్లి కళ్యాణ్ చక్రవర్తి..తిరుపతి ఎంపీ బల్లి దుర్గా ప్రసాద్ రావు అకాల మరణంతో వచ్చిన ఉప ఎన్నికల్లో తిరుపతి ఎంపీగా మద్దిల గురుమూర్తి గెలుపొందారు. తదుపరి ఎమ్మెల్సీగా ఎమ్మెల్యే బల్లి కళ్యాణ్ చక్రవర్తిని నిలిపారు. కళ్యాణ్ చక్రవర్తి తండ్రి బల్లి దుర్గా ప్రసాద్ గూడూరు నియోజకవర్గానికి పలు దఫాలు ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహించారు. మంత్రిగా పనిచేసారు కూడా. సుధీర్ఘ రాజకీయ జీవితం గూడూరు కేంద్రంగానే సాగింది. దీంతో గూడూరు ఎమ్మెల్యే అభ్యర్థిగా కళ్యాణ్ చక్రవర్తికి ఎమ్మెల్యే టికెట్ ఇచ్చిన ఇవ్వచ్చు అంటూ రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ జగన్ మోహన్ రెడ్డి పార్టీ పెట్టిన తరువాత, ఆయన ఆశయాలు ఆలోచనలు నచ్చి పార్టీ లో చేరడం జరిగింది. అప్పటి నుండి పార్టీ కి విధేయుడిగా ఉంటూ అతి తక్కువ కాలం లో నెల్లూరు జిల్లా అధ్యక్షులు గా పదవి పొందారు. తరువాత అప్పటి రాజకీయ పరిణామాలలో మార్పులు వచ్చి, అప్పటి ఎమ్మెల్యే టీడీపీ లోకి వెళ్లడం తో గూడూరు నియోజకవర్గం సమన్వయకర్త గానియమించడం జరిగింది. అప్పటి నుండి పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ, పార్టీ నమ్మకస్తుడిగా ఉంటున్న వ్యక్తి ఎమ్మెల్సీ మేరిగ మురళీ ధర్ కే ఎమ్మెల్యే టికెట్ దక్కుతుందంటూ ఆయన కార్యకర్తల అభిమానులు బహిరంగంగానే అంటున్నారు.

## - బత్తిని విజయకుమార్ పేరు..

వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీలో చేరినప్పటి నుంచి వైయస్ అభిమానిగా వైయస్సార్ పేరు మీదగా ఎన్నో వందల సేవా కార్యక్రమాలు చేపట్టి పేదల ఎన్నో ఆర్థిక సాయం చేసి రాజశేఖర్ రెడ్డి మరణించేంతవరకు ఆయననే నమ్ముకుని. వైయస్సార్ సీపీ ఆవిర్భావం నుండి వైయస్ జగన్మోహన్ రెడ్డి వెంట నడిచిన సీనియర్ నాయకుడు బత్తిని విజయకుమార్ పేరు అధిష్టానం పరిశీలనతో ఉన్నట్టు విశ్వసనీయ సమాచారం. వైసీపీకి విధేయుడు జగన్మోహన్ రెడ్డికి విశ్వాస పాత్రుడుగా బత్తిని విజయకుమార్ ముద్రపడ్డారు. వైయస్సార్ ఛారిటబుల్ ట్రస్టు స్థాపించి లక్షలాది రూపాయలు ఖర్చు చేసి వేలాది సేవా కార్యక్రమాలు నిర్వహించి జగనన్న మదిలో ఆయన మనసులో బత్తిన విజయకుమార్ ఒక స్థానం సంపాదించుకున్నారు. ఇప్పటివరకు ఓ మంచి నాయకుడిగా పార్టీ నే నమ్ముకుని నీతి నిజాయితీని కల్గియుండడం, ఇప్పటిదాకా ఎలాంటి పదవులు దక్కకపోవడం, స్థానికుడు కావడం ఎమ్మెల్యే టికెట్ ఇస్తారని బలంగా వినిపిస్తుంది.తెలుగుదేశానికి కంచుకోటగా ఉన్న గూడూరు నియోజకవర్గం గత 2014 ఎన్నికల్లో వైసిపి అభ్యర్థిగా పాశం సునీల్ కుమార్ పోటీ చేసి గెలుపొందారు . టిడిపి అధికారంలోకి రావడంతో మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ టిడిపిలోకి వెళ్లిపోయారు. 2019 ఎన్నికల్లో తిరుపతి ఎంపీగా ఉన్న వెలగపల్లి వరప్రసాదరావు గూడూరు ఎమ్మెల్యే టికెట్ తెచ్చుకొని ఎమ్మెల్యేగా గెలుపొందారు. తెలుగుదేశం ఇన్చార్జి బాధ్యతలు పాశం సునీల్ కుమార్ కే అప్పగించి టిడిపి అధిష్టానం పాశం సునీల్ కుమార్ కి టికెట్ ఖరారు చేసింది. వైసీపీలో మాత్రం ఎవరికి టికెట్ అనేది డోలాయ మానంలో ఉంది. ఎమ్మెల్యే టికెట్ పావులు కదుపుతున్న అంతర్గత కుమ్ములాటలు ఎమ్మెల్యే పై వ్యతిరేకత, పార్టీలో నాయకుల మధ్య వర్గ విభేదాలు, అసంతృప్తి జ్వాలలు పెల్లదబిక్కుతున్నాయి.పార్టీలో అంతర్గత కుమ్ములాటలు అనేది గూడూరు వైసీపీలో సర్వసాధారణం అయిపోయింది.ఎన్నికలకు సమయం దగ్గరపడుతున్న కొద్దీ పార్టీ నేతల మధ్య పోటీ తీవ్రమవుతోంది. టికెట్ దక్కించుకునేందుకు ఎవరికి వారు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. ముఖ్యంగా తిరుపతి జిల్లా గూడూరు లో వైసీపీలో ఇది మితీమీరందనే గుసగుసలు బలంగా వినిపిస్తున్నాయి. ఒకే నియోజకవర్గం నుంచి ఎందరో ఆశావహులు పోటీ పడుతుండటంతో అంతర్గత కుమ్ములాటలు మొదలయ్యాయి. ముఖ్యంగా ఆయా నియోజకవర్గాల సమన్వయ కర్తలకే టికెట్లు ఇస్తామని స్పష్టంగా చెప్పకపోవడంతో ఆశావహులు కూడా పావులు కదుపుతున్నారు. సమన్వయకర్తలకు వ్యతిరేక వర్గాన్ని కూడగట్టి.. తమ బలం పెంచుకుని టికెట్ దక్కించుకునేందుకు శతవిధాలా ప్రయత్నిస్తున్నారు.

ఎమ్మెల్యే టికెట్ రేసులో ఆర్డిఓ కిరణ్ కుమార్ అధికారి వైపు జగన్మోహన్ రెడ్డి మొగ్గ చూపుతున్నట్లు . ఎమ్మెల్యే టికెట్ దాదాపు ఖరారు చేస్తున్నట్లు సమాచారం. ఏది ఏమైనా అధిష్టానం మదిలో ఎవరున్నారో కొద్ది రోజులు వేచి చూడాల్సిందే.

# పటాన్ చెరు ఎమ్మెల్యే సీటుపై పునరా ఆలోచన చేసుకోవాలి

**టిఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకుడు నీలం మధు**



మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్ )పటాన్ చెరు ఎమ్మెల్యే సీటుపై ప్రభుత్వం పునరాలోచన చేసుకుని సీటు కేటాయించాలని చిట్కుల్ సర్పంచ్, టిఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకుడు నీలం మధు తెలిపారు. ముదిరాజ్ జాతికి అన్యాయం చేయకుండా న్యాయం చేయాలని అప్పుడే గెలుపుసాధ్యమవుతుందన్నారు. రాష్ట్రంలో అధిక జనాభా కలిగిన ముదిరాజులకు సీట్లు కేటాయించాలని కోరారు. ఆదివారం కౌడిపల్లి మండలం వెంకట్రావు పేట నుంచి కౌడిపల్లి వరకు 200 బైకులతో ముదిరాజులు ర్యాలీగా కౌడిపల్లి వరకు తీసుకువచ్చి కౌడిపల్లిలో గజమాలతో ఘనంగా స్వాగతం పలికారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో నాలుగు ఎమ్మెల్యే స్థానాలు ముదిరాజులకు కేటాయించాలన్నారు. రాష్ట్రంలో ముదిరాజుల సంఖ్య ఎక్కువగా ఉందని ఎమ్మెల్యే స్థానాలు కూడా ఇస్తే అన్ని స్థానాల్లో భారీ మెజారిటీతో గెలవడం సాధ్యమవుతుందన్నారు. ముదిరాజులకు గౌరవం ఇవ్వాలన్నారు. ముదిరాజులకు ఎక్కడ కూడా ఎమ్మెల్యే టికెట్ ఇవ్వకపోవడం ముదిరాజుల్లో మకింత నిరాశ చేకూరిందన్నారు. రాబోయే ఎన్నికల్లో ముదిరాజుల ఎన్నికలే కీలకమవుతాయన్నారు. ముదిరాజ్ జాతి కోసం ఏదైనా చేయటానికి సిద్ధంగా ఉన్నానని, ఎక్కడికెళ్లినా ముదిరాజులు అండగా ఉండటం సంతోషం అన్నారు.దీనిపై అధిష్టానం పునరాలోచన చేసుకున్నప్పుడే పటాన్ చెరు ఎమ్మెల్యే స్థానం సాధ్యమవుతుందన్నారు. నీలం మధు రాకతో ముదిరాజులు ఆడపడుచులు భారీ సంఖ్యలో తరలివచ్చి నీలమడుగు పూలతో స్వాగతం పలికారు. అనంతరం సదాశివ పల్లిలో ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టలు పాల్గొని పూజలు చేశారు. అనంతరం రాష్ట్ర మహిళా కమిషన్ చైర్పర్సన్ సునీతారెడ్డి విగ్రహ ప్రతిష్ట లో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ నియోజకవర్గ ముదిరాజ్ నాయకులు గడ్డమీది నాగరాణి నర్సింలు . పుల్లబోయిన దుర్గేష్ , శీను, కిష్టాపూర్ యువజన ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు సాదుల ఊశయ్య, మాజీ యువజన అధ్యక్షుడు నెల్లి కోటేష్ , నాయకులు సాదుల దుర్గ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# డ్యూటీ అంటే ఇలా చేయాలి

**విధి నిర్వహణలో ప్రాణాలను సైతం పణంగా**
**పెట్టిన జూనియర్ లైన్‌మెన్**
**గ్రామం లో కరెంటు పునరుద్ధరణ కోసం**
**లైన్ మెన్ ధైర్యసహసాలు**



కరీంనగర్( ప్రశ్న న్యూస్) ప్రస్తుతం ప్రభుత్వ అధికారులు, సిబ్బంది తమ డ్యూటీని కూడా సక్రమంగా అస్సలు చేయరు. ఎప్పుడు పని తగ్గించుకుందామా రెస్ట్ తీసుకుందామా అన్నట్లుగా వ్యవహరిస్తారు. కానీ కొంతమంది డ్యూటీ ఒక నిబద్ధతగా డ్యూటీ సమయం ముగిసిన తర్వాత కూడా 24 గంటలలో అందుబాటులో ఉంటారు. ఇక చాలామంది అధికారులు ఆన్ డ్యూటీ లో కూడా కనీసం సెల్ ఫోన్ కూడా ఎత్తరు పూర్తి నిర్లక్ష్యంతో ఉంటారు.ఓ జూనియర్ లైన్‌మెన్ తన ప్రాణాలను ఫణంగా పెట్టి గ్రామానికి కరెంట్‌ను పునరుద్ధరించాడు. చెరువులో మధ్యలో ఉన్న విద్యుత్ స్తంభం వరకు ఈదుకుంటూ వెళ్లి డిస్క్ మార్చి గ్రామానికి విద్యుత్‌ను అందించారు. జూనియర్ లైన్‌మెన్‌పై విద్యుత్ అధికారులు, గ్రామస్తులు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. చాలామంది ప్రభుత్వ ఉద్యోగులకు ఆదరసంగా నిలిచారు. హుజురాబాద్ డివిజన్‌లోని రాజపల్లి 33/11కేవీ సబ్ స్టేషన్ నుంచి చెల్పూరుకు 11 కేవీ ఎక్స్ ప్రెస్ ఫీడర్ లైన్ స్థానికంగా ఉన్న చెరువులో నుంచి వెళుతుంది. ఆదివారం ఉదయం చెరువులో ఉన్న ఒక స్తంభంపై 11కేవీ లైన్ బ్రేక్ డౌన్ అయి సరఫరాకు అంతరాయం ఏర్పడింది. చెల్పూరు జేఎల్ఎం వెంకటేశ్వర్లు, ఏఎల్ఎం పరుశురాం, లైన్ ఇన్‌స్పెక్టర్ సమ్మయ్య చెరువులోకి ఈత కొట్టుకుంటూ వెళ్లి లైన్‌కు మరమ్మతులు చేసి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు.చెరువులో ఉన్న విద్యుత్ స్తంభం వద్దకు ఈత కొడుతూ వెళ్లి సరఫరాను పునరుద్ధరించిన సిబ్బందిని ఎస్ఈ గంగాధర్, అధికారులు అభినందించారు. బ్రేక్ డౌన్‌ను సరి చేసేందుకు విద్యుత్ సిబ్బంది చెరువులోకి వెళ్లి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించి తిరిగి బయటకు వచ్చే వరకు తీసిన ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నది. ఇలా ప్రభుత్వ ఉద్యోగులు తమ డ్యూటీ సక్రమంగా చేస్తే ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని కానీ చాలామంది అధికారులు డ్యూటీ సమయంలో తమ సొంత పనులు చేసుకుంటూ కాలక్షేపంగా సెల్ ఫోన్ లో వీడియోలు చూస్తూ ప్రభుత్వ ఉద్యోగులు అంటేనే పని దొంగలు అన్నట్లుగా మారుస్తున్నారు కొందరు అధికారులు సిబ్బంది.

# ఘనంగా గంగపుత్రుల గంగ తెప్పోత్సవం



**- మల్కాజిగిరి చౌరస్తా నుండి సఫిల్ గూడ చెరువు వరకు**
**- మల్కాజిగిరి, లాలాపేట్,**
**కుషాయిగూడ ప్రాంతాల నుంచి తరలిన గంగపుత్రులు**
**- గంగపుత్రులు వేలాదిగా తరీరావడంతో ట్రాఫిక్ కష్టాలు**

మల్కాజిగిరి (ప్రశ్న న్యూస్) లాలాపేట్, నేరేడ్మెట్, మల్కాజిగిరి స్థానిక గంగపుత్ర సంఘాల నాయకుల ఆధ్వర్యంలో మల్కాజిగిరి గాంధీ పార్క్ నుండి సఫిల్ గూడా చెరువు వరకు ఘనంగా గంగ తెప్పోత్సవం, జాల పందిరి, పోతరాజుల విన్యాసాలతో డప్పు చప్పులతో డీజే లతో కళాకారుల విన్యాసాలతో, సఫిల్ గూడ చెరువు వరకు నిర్వహించారు భారీ సంఖ్యలో గంగపుత్రులు రావడంతో రోడ్లు ఎక్కడికి ఎక్కడా జామ్ అయ్యి ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం కలిగింది. భక్తి శ్రద్ధలతో గంగ తెప్ప నిమజ్జనం చేశారు.ఈ కార్యక్రమానికి చుట్టుపక్కల ప్రాంతాల నుండి వేలాది సంఖ్యలో తరలివచ్చిన గంగపుత్రులు వారి కుటుంబీకులు గంగ తెప్పొచ్చావా కార్యక్రమం కన్నుల పండుగగా మారింది.



# జమిలీ ఎన్నికలకు అసలైన సవాళ్లు ఎన్నో

ఫలితంగా ఎక్కడికక్కడ అభివృద్ధికి అడ్డుకట్ట పడుతోంది. పైకా ఖర్చు ఎక్కువ అవుతోంది.

### కానీ జమిలీ ఎన్నికలకు అనేక చిక్కులు

భారతదేశంలో కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం, స్థానిక ప్రభుత్వం ఉంటాయి. అంటే కేంద్ర, రాష్ట్రాలతో పాటు స్థానిక సంస్థలకూ ఎన్నికలు జరపాల్సి ఉంటుంది. దేశంలో 29 రాష్ట్రాలున్నాయి. పార్లమెంట్ తో కలిపి 30 ఎన్నికలు ఒకేసారి నిర్వహించాల్సి ఉంటుంది. కొన్ని రాష్ట్రాల్లో ఎవరూ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయలేకపోతే ఐదేళ్ల పాటు ఎన్నికలు నిర్వహించకుడా ఉండలేరు. అలా అన్ని మళ్లీ అన్ని రాష్ట్రాలకూ నిర్వహించలేరు. ఇలా కాకపోయినా పార్లమెంట్ లో ఓ పార్టీకి మెజార్టీ వచ్చి నాలుగో, ఐదో రాష్ట్రాల్లో ఏ పార్టీకి మెజార్టీ రాకపోతే ప్రభుత్వాలను ఏర్పాటు చేయలేకపోతే వాటి పరిస్థితి ఏమిటి.? వాటి కోసం మళ్లీ మొత్తం ఎన్నికలు నిర్వహిస్తారా.? ఇలాంటి సమస్యలు చాలా వరకూ చర్చల్లోకి వచ్చాయి. నీతిఆయోగ్ ముందు లా కమిషన్ ఓ ప్రతిపాదన పెట్టింది. అదేమిటంటే రెండున్నరేళ్లకు ఒకసారి ఎన్నికలు జరుపుతామనేదే ఆ ప్రతిపాదన. అప్పటి వరకూ రాష్ట్రపతి పాలన విధిస్తారు. ఈ విషయాన్ని పార్లమెంట్ ఎన్నికలకూ అన్వయించినా సాధ్యం కాదని సులువు కాదని నిపుణులు చెబుతున్నారు. దీనికి కూడా నిపుణులు ఓ పరిష్కారం చూపిస్తున్నారు. ఏదైనా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అవిశ్వాస తీర్మానం ప్రతిపాదించాలన్నా విశ్వాస తీర్మానం పెట్టాలనుకున్నా ప్రత్యామ్నాయ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలమని నిరూపిస్తేనే ఆ అవిశ్వాస, విశ్వాస తీర్మానాన్ని ఆమోదించాలనేది ఆ పరిష్కారం. అంటే మెజార్టీ లేకపోయినా ప్రభుత్వాన్ని కొనసాగించవచ్చు. ఇది కూడా రాజ్యాంగ విరుద్ధం కాబట్టి ఇవన్నీ ప్రాక్టికల్ గా సాధ్యమయ్యే పని కాదని నిపుణుల విశ్లేషణ.

### పాక్షికంగా అధ్యక్ష తరహా ఎన్నికకు ప్రతిపాదిస్తారా.?

ఎన్నికలు జరిగిన తర్వాత పార్టీలు కలిసి ప్రభుత్వాలను ఏర్పాటు చేయలేనప్పుడు గవర్నర్ ఎమ్మెల్యేలను పిలిచి మీ నాయకుడ్ని ఎన్నుకోమని అడగాలి. అంటే పార్టీలకు అతీతంగా ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రిని ఎన్నుకోవచ్చు. జమిలీ ఎన్నికలనేదే సిద్ధాంతం ఆచరణలో సాధ్యం కాదనే అభిప్రాయం వినపించడానికిప్రధాన కారణం రాజ్యాంగరీత్యా నిబంధనలు అంగీకరించకపోవడం. ఇప్పుడు జమిలీ ఎన్నికలు నిర్వహించాలంటే కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలను ఐదేళ్లకు ముందే రద్దు చేయాలి. మరికొన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు ఐదేళ్ల కంటే ఎక్కువ సమయం కొనసాగించే అవకాశం ఇవ్వాల్సి ఉంటుంది. ఇది ప్రాక్టికల్ గా సాధ్యమయ్యే పని కాదు. అందువల్ల జమిలీ ఎన్నికల వల్ల ఎన్నో సమస్యలు ఉన్నాయి. మొత్తంగా కాకపోయినా పాక్షిక జమిలీకి వెళ్లానుకుంటే ఐదు నెలల ముందు ఐదు నెలల తర్వాత ఎన్నికలు జరిగే తొమ్మిది రాష్ట్రాలను ఒప్పించాల్సి ఉంటుంది. ఇందుకు ఏపీ, ఒడిషా అంగీకరించినట్లుగా తెలుస్తోంది. అదే విధంగా ఐదు నెలల ముందు ఆయా రాష్ట్రాల అసెంబ్లీలను రద్దు చేయాల్సి ఉంటుంది. ఈ లెక్కన 13 రాష్ట్రాలను కలుపుకుని వన్ నేషన్ వన్ ఎలక్షన్ కు తొలి అడుగు పడొచ్చు.

### అనేక సందేహాలకు కోవింద్ కమిటీ సమధానం ఇస్తుందా.?

జమిలీ ఎన్నికలకు ఉన్న అడ్డంకులు రాజ్యాంగ సవరణల ద్వారా తీర్చేవి కావని ప్రాక్టికల్ గా వచ్చే సమస్యలని నిపుణులు చెబుతున్నారు. ప్రస్తుత ఎన్నికల విధానం వల్ల వస్తున్న సమస్యలను పరిష్కరించుకునేందుకు ప్రయత్నించాల్సి ఉంది. వీటికి పార్లమెంట్ లో ప్రదాని మోదీ ఎలాంటి పరిష్కారాలు చూపిస్తారో చూడాల్సి ఉంది. ఆ పరిష్కారాలను కోవింద్ కమిటీనే సిఫార్సు చేయాల్సి ఉంది.

# జమిలీ ఎన్నికలపై జగడం

దాడి చేయడమేనని వ్యాఖ్యానించారు. దీంతో పాటు అన్ని రాష్ట్రాలపై దాడి చేసే ఆలోచన అని తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధంగా బీజేపీ ప్రవర్తిస్తోందని దుయ్యబట్టారు. భారత్ అంటే రాష్ట్రాల సమైఖ్యత అని ఈ సందర్భంగా రాహుల్ గాంధీ వెల్లడించారు. ఈ క్రమంలోనే మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలో ఏర్పాటు చేసిన కమిటీపైనా రాహుల్ గాంధీ పలు అనుమానాలు వ్యక్తం చేశారు.జమిలి ఎన్నికలపై ఉన్నత స్థాయి కమిటీ ఏర్పాటు చేయడం నామమాత్రపు ప్రక్రియ మాత్రమేనని తెలిపారు. ఎందుకంటే ఆ కమిటీ ఏర్పాటు చేసిన సమయం అనుమానాలకు తావిస్తోందని పేర్కొన్నారు. వీటికి తోడు ఆ కమిటీకి సూచించిన నియమ నిబంధనలను చూస్తే కమిటీ ఇవ్వాల్సిన సిఫార్సులను కూడా ఇప్పటికే నిర్ణయించినట్లు తెలుస్తోందనే అనుమానాన్ని వ్యక్తం చేశారు.

అందుకే ఆ జమిలి ఎన్నికల కమిటీలో ఉండేందుకు కాంగ్రెస్ లోక్‌సభాపక్ష నేత అధీర్ రంజన్ చౌధరి నిరాకరించడం సరైందేనని కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ పేర్కొన్నారు. మరోవైపు ఒకే దేశం ఒకే ఎన్నికపై కేంద్రంలోని నరేంద్ర మోదీ సర్కార్ మరింత దూకుడుగా వ్యవహరిస్తోంది. జమిలి ఎన్నికల సాధ్యాసాధ్యాలపై అధ్యయనం చేసేందుకు మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ అధ్యక్షతన 8 మంది సభ్యులతో ఓ కమిటీని ఏర్పాటు చేసింది. ఇందులో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా, లోక్‌సభలో ప్రతిపక్షనేత అధీర్ రంజన్ చౌదరి సహా మొత్తం 8 మంది ఉన్నారు. ఈ కమిటీ వెంటనే పని ప్రారంభించాలని సాధ్యమైనంత త్వరగా ప్రభుత్వానికి సిఫార్సులు చేయాలని సూచించింది. అయితే సిఫార్సులు చేసేందుకు స్పష్టమైన గడువును మాత్రం సూచించలేదు. అయితే కమిటీ సమావేశాలు, ఇతర కార్యక్రమాలకు సంబంధించిన విధివిధానాలను ఆ కమిటీయే రూపొందించుకోవచ్చని ఇది ప్రజల సూచనలను కూడా వింటుందని తాజా విడుదల చేసిన గెజిట్‌లో కేంద్రం పేర్కొంది. వినతులు, లేఖలు స్వీకరించి, అవసరమైనవాటిని తుది సిఫార్సుల్లో పొందుపరచడానికి వీలు కల్పించింది.

# జీ20కి భారత నాయకత్వం పేద దేశాల్లో ఆత్మవిశ్వాసం నింపింది

చూసే దిశగా ప్రపంచం అడుగులు వేస్తోందని వివరించారు. అందుకు భారత్ ఛోదకశక్తిగా పనిచేస్తుందని అన్నారు. ఒకప్పుడు భారత్ అంటే 100 కోట్ల ఆకలి కడుపులు అన్నట్టుగా చూసేవారని, కానీ ఇప్పుడు ఆకాంక్షలతో కూడిన 100 కోట్ల మెదళ్లుగా, నైపుణ్యమున్న 200 కోట్ల చేతులుగా చూస్తున్నారని మోదీ ఉద్ఘాటించారు.

# తప్పిన పెను ప్రమాదం

కాన్వాయ్‌లో వెనుక నుంచి అదే వేగంతో వచ్చిన మరో కారు ఈటల ఉన్న వాహనాన్ని బలంగా ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో ఢీకొట్టిన కారు ముందు భాగం నుజ్జు నుజ్జు అయ్యింది. కాగా ఈటల ప్రయాణిస్తున్న కారు వెనుక భాగం స్వల్పంగా దెబ్బతింది.

అనుకోకుండా జరిగిన ఈ ప్రమాదంలో ఎవ్వరికీ ఎలాంటి ప్రమాదం జరగకపోవటంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. పెద్ద ప్రమాదమే తప్పిందని తమాయించుకున్నారు. అయితే.. మరో వాహనాన్ని తెప్పించుకుని ఈటల అందులో హైదరాబాద్‌కు బయలుదేరారు.

### రోడ్డు ప్రమాదంపై స్పందించిన ఈటల రాజేందర్

కరీంనగర్ జిల్లా మానకొండూరు మండలం, లలితాపూర్ గ్రామం వద్ద తాను ప్రయాణిస్తున్న వాహనానికి, తన సిబ్బంది ఉన్న వాహనానికి ప్రమాదం జరిగిందని ఎమ్మెల్యే ఈటల తెలిపారు. చీకటి పడడంతో ఎదురుగా వస్తున్న గొర్రెల మందను చివరి నిమిషంలో చూసి డ్రైవర్ ఒక్కసారిగా బ్రేక్ వేశాడు.

దాంతో వెనక వస్తున్న ఎస్కార్ట్ వాహనం తాను ఉన్న వాహనానికి ఢీ కొట్టడంతో వాహనం స్వల్పంగా దెబ్బతిందని చెప్పారు. భగవంతుని దయవల్ల, ప్రజల ఆశీస్సులతో తనతో పాటు అందరూ క్షేమంగా ఉన్నారని, ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదని ట్విట్టర్ (ఎక్స్)లో వెల్లడించారు.

# ఆదిత్య ఎల్-1 కక్ష్యను విజయవంతంగా పొడిగించిన ఇస్రో

షార్ కేంద్రం నుంచి విజయవంతంగా నింగిలోకి ప్రవేశపెట్టింది.

మరోవైపు ఆదిత్య ఎల్–1 ఉపగ్రహం తొలి భూ కక్ష్య పెంపు విన్యాసాన్ని ఇస్రో విజయవంతంగా చేపట్టింది. దీంతో ఉపగ్రహం ఇప్పుడు 245 %శ% 22,459 కిలోమీటర్ల దూరంలోని కక్ష్యలోకి ప్రవేశించింది. రెండో భూకక్ష్య పెంపు విన్యాసాన్ని సెప్టెంబర్ 5న తెల్లవారుజామున 3 గంటలకు నిర్వహించనున్నట్టు ఇస్రో తెలిపింది.

16 రోజుల పాటు ఆదిత్య ఎల్–1 భూ కక్ష్యలోనే చక్కర్లు కొడుతుంది. ఆ తర్వాత సూర్యుడి దిశగా సుదీర్ఘ ప్రయాణాన్ని ప్రారంభిస్తుంది. భూమికి 15 లక్షల కిలోమీటర్ల దూరంలో ఎల్1 పాయింట్ వద్దకు చేరుకుని సూర్యుడిపై పరిశోధలను చేస్తుంది.

ఆదిత్యలో 7 పరిశోధన పరికరాలున్నాయి. ఇవి సూర్యుడి పొరలైన ఫొటో స్పియర్, క్రోమో స్పియర్, వెలుపల ఉండే కరోనాను అధ్యయనం చేస్తాయి. వీటితో పాటు సౌర జ్వాలలు, సౌర రేణువులు, అక్కడి వాతావరణం గురించి శోధిస్తాయి.

# అభ్యర్థులను అధిష్ఠానమే ఫైనల్ చేస్తుంది

తెలుసుకుంటుందన్నారు. డీసీసీ అధ్యక్షులు, సీనియర్ నేతలతో సమావేశమవుతుందని ఈ నెల 6న స్క్రీనింగ్ కమిటీ ప్రత్యేకంగా సమావేశమై పీఈసీ ఇచ్చిన నివేదికపై అధ్యయనం చేస్తుందని రేవంత్ రెడ్డి చెప్పారు. స్క్రీనింగ్ కమిటీ తయారు చేసిన జాబితా సెంట్రల్ ఎలక్షన్ కమిటీకి నివేదిస్తుందని, అతి త్వరలోనే మొదటి జాబితా విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నామని టీపీసీసీ చీఫ్ చెప్పారు. సెంట్రల్ ఎలక్షన్ కమిటీ ప్రకటించే జాబితానే ఫైనల్ అని, చివరి నిమిషం వరకు తనకు కూడా సమాచారం వుండదన్నారు. ఈసారి బీసీ సామాజిక వర్గానికి పెద్ద పీట వేస్తున్నామని స్థానిక పరిస్థితులు, సామాజిక సమీకరణాల ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తామని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.కాగా అభ్యర్థుల ప్రకటన ఆలస్యమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక పార్లమెంట్ సమావేశానికి పిలుపునిచ్చిన నేపథ్యంలో సమావేశాలు ముగిసిన తర్వాతే ప్రకటన వెలువడే అవకాశాలు కనిపిస్తున్నాయి. సెప్టెంబర్ రెండో వారంలోనే అభ్యర్థుల ప్రకటన ప్రకటించే అవకాశం వుంది. మరోవైపు టీ కాంగ్రెస్ ఎన్నికల కమిటీ నేడు ఉదయం 10 గంటలకు సమావేశం కానుంది. మరోవైపు ఆదివారం జరిగిన సమావేశంలో మాజీ మంత్రి చిన్నారెడ్డిపై వనపర్తి నేతలు ఫిర్యాదు చేశారు. ఆయనకు టికెట్ ఇవ్వొద్దని నేతలు కోరారు.

# ఎన్నికల్లో గెలిచి కేసీఆర్‌కు కానుక ఇద్దాం

అందజేశారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. సింగరేణి చుట్టు పక్కల ఉన్న ప్రతి నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించుకుని సీఎం కేసీఆర్‌కు కానుకగా ఇద్దామని పిలుపునిచ్చారు. సింగరేణి ఉద్యోగుల సంక్షేమం, భద్రతకు కేసీఆర్ కట్టుబడి ఉన్నారని అన్నారు. అందుకే సింగరేణిని ప్రైవేటీకరించే పరిస్థితి నుంచి కేసీఆర్ తప్పించారని పేర్కొన్నారు.

తెలంగాణ రాక ముందు 4000 ఉద్యోగాలు మాత్రమే ఇస్తే తెలంగాణ ఏర్పడిన తర్వాత 20 వేల ఉద్యోగాలు కల్పించామన్నారు. తెలంగాణ రాకముందు వారసత్వ ఉద్యోగాల అంశం తీవ్రమైన సమస్యగా ఉండేదన్నారు. సీఎం కేసీఆర్ మానవతా దృక్పథంతో ఆలోచించి వారసత్వం ఉద్యోగాలను కల్పించారన్నారు. సింగరేణి సంస్థలోని పాఠశాలల టీచింగ్, నాన్ టీచింగ్ ఉద్యోగుల సమస్యలను కూడా ప్రభుత్వం పరిష్కరించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్సీ హామీ ఇచ్చారు. సమస్యల పరిష్కారానికి సీఎం కేసీఆర్‌తో చర్చిస్తానన్నారు. సీఎంతో సింగరేణి కార్మిక నాయకుల సమావేశం ఏర్పాటు చేయించడానికి ప్రయత్నం చేస్తామన్నారు.ఆర్టీసీ సంస్థను కూడా ప్రైవేటీకరణ చేయకుండా ప్రభుత్వంలో విలీనం చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న సమస్యలను రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ వస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ జనరల్ సెక్రెటరీ మిరియాల రాజిరెడ్డి, టీబీజీకేస్ నాయకులు పాల్గొన్నారు.

### సింగరేణి కార్మికులకు వరాలు ప్రకటించిన కేసీఆర్

ఆగస్టులో జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో సింగరేణి కార్మికులకు సీఎం చంద్రశేఖర్‌రావు బొనాంజా ప్రకటించారు. దసరా, దీపావళి బోనస్‌గా రూ.1,000 కోట్లు ఇవ్వనున్నట్టు తెలిపారు. సింగరేణిని నిండా ముంచిందే కాంగ్రెస్ అని, సింగరేణి 100% తెలంగాణ కంపెనీ అన్నారు. సమైక్య రాష్ట్రంలో కాంగ్రెస్ హయాంలో వీళ్లకు పరిపాలన చేతకాక కేంద్రం దగ్గర అప్పులు తెచ్చారని, అవి తిరిగి చెల్లించలేక 49% వాటాను కేంద్రానికి కట్టబెట్టారని అన్నారు. కాంగ్రెస్ హయాంలో సింగరేణి టర్నోవర్ రూ.12 వేల కోట్లు ఉండేదని. ఇప్పుడు రూ.33 వేల కోట్లకు పెంచినట్లు కేసీఆర్ తెలిపారు. రూ.419 కోట్లు ఉండే సింగరేణి లాభాలను రూ.2,222 కోట్లకు పెంచినట్లు చెప్పారు. సింగరేణి కార్మికులకు దసరా, దీపావళి బోనస్ కింద రూ.వెయ్యికోట్ల ఇస్తామన్నారు. టీడీపీ హయాంలో వారసత్వ ఉద్యోగాలు తొలగించారని, కాంగ్రెస్ దానిని పునరుద్ధరించలేదన్నారు. గని ప్రమాదంలో కార్మికులు చనిపోతే రూ. లక్ష ఇచ్చేవారని, బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక రూ.10 లక్షలు ఇస్తున్నట్లు తెలిపారు. వారసత్వ ఉద్యోగం తీసుకోకపోతే రూ.25 లక్షల ప్యాకేజీ ఇస్తున్నట్లు చెప్పారు. సింగరేణి కార్మికులు ఇళ్లు కట్టుకుంటామని అడిగితే వడ్డీ లేకుండా రూ.10 లక్షల రుణ సౌకర్యం కల్పిస్తున్నట్లు చెప్పారు. సింగరేణి జాగల్లో గుడిసెలు వేసుకున్న 20 వేల మంది నాయీ బ్రాహ్మణులు, రజకులు, పేదలకు జీవో 76 ద్వారా పట్టాలు ఇచ్చి ఆదుకున్నట్లు చెప్పారు.

# తెలంగాణకు భారీ వర్ష సూచన

ఒక్కసారిగా చల్లటి వాతావరణం నెలకొంది. తెలంగాణలోని పలు ప్రాంతాల్లో శనివారం రాత్రి, ఆదివారం తెల్లవారుజామున భారీ వర్షాలు కురిశాయి. కొన్ని ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడింది. రాష్ట్రంలో అత్యధికంగా మహబూబ్‌నగర్‌లో 158 మిల్లీమీటర్ల వరకు వర్షం కురిసింది. హైదరాబాద్‌లోనూ ఆదివారం ఉదయం 5 గంటల నుంచి ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది.

భారీ వర్షాల కారణంగా నగరంలోని పలు ప్రాంతాలు జలమయమయ్యాయి. భారీ వర్షసూచన నేపథ్యంలో భారత వాతావరణ శాఖ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ఆదివారం ఆదిలాబాద్, కొమరంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, జనగాం జిల్లాల్లో ఎల్లో అలర్ట్ ప్రకటించింది.సోమవారం ఆదిలాబాద్, కొమరం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, జనగాం, సిద్దిపేట ప్రాంతాల్లో ఆరెంజ్ అలర్ట్ ప్రకటించింది.

కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్, మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి జిల్లాలకు ఎల్లో అలర్ట్ ప్రకటించింది. అయితే ఈ వారంలో రాష్ట్రంలో వర్షభావ పరిస్థితులు ఉంటాయని వాతావరణ శాఖ అంచనా వేసింది.

# కేసీఆర్ ఇచ్చే సీట్లు మాకు వెంట్రుకతో సమానం

సీపీఐ జాతీయ నేత నారాయణ తీవ్ర విమర్శలు చేశారు. ఆయన హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతూ సీఎం కేసీఆర్ కుటుంబంపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ కుటుంబం ఒకప్పుడు బీజేపీపై ఆరోపణలు చేసిందని, ఇప్పుడేమో ఆ పార్టీకి వత్తాసు పలుకుతోందని విమర్శించారు. లిక్కర్ కేసులో కవిత అరెస్టు చేస్తారనే కేసీఆర్ బీజేపీకి మద్దతు తెలుపుతున్నారని ఆరోపించారు. ఎంఐఎం కూడా దేశవ్యాప్తంగా బీజేపీకి అనుకూలంగా ఉందన్నారు. అందుకనే వారిపై ఐటీ దాడులు జరగవన్నారు. ఎంఐఎంపై ఐటీ, ఈడీ దాడులు చేస్తే కోట్లాది రూపాయలు బయటపడతాయని ఆరోపించారు.

బీజేపీకి ఎంఐఎం ఊడిగం చేస్తుందని అందుకే ఇప్పటి వరకు ఆ పార్టీ నేతలపై ఐటీ, ఈడీ, సీబీఐ దాడులు జరగలేదన్నారు. అలాగే ఏపీలో సైతం సీఎం జగన్ మోహన్ రెడ్డి తన కేసుల నుంచి తప్పించుకోవడానికే బీజేపీకి మద్దతిస్తున్నారని మండిపడ్డారు. ఇందుకే దేశవ్యాప్తంగా రాజకీయాల్లో మార్పులు వస్తున్నాయన్నారు. ఎంఐఎం మీద గట్టిగా పోరాటం చేసిన వ్యక్తి కిరణ్ కుమార్ రెడ్డి అని చెప్పారు. ఇప్పుడు ఆయన కూడా బీజేపీ తీర్థం తీసుకున్నారన్నారు. ఎంఐఎం, బీఆర్ఎస్ పొల్ గేమ్ ఆడుతున్నాయని, జాతీయ స్థాయిలో తిరిగి బీజేపీని గెలిపించేందుకు శక్తి వంచన లేకుండా పోరాడుతున్నాయని అన్నారు. జమిలి ఎన్నికల పేరుతో కేంద్రం ప్రజాస్వామ్యాన్ని దెబ్బ తీసేందుకు కుట్రలు చేస్తోందని, అలాంటి వాటిని తాము అంగీకరించేది లేదన్నారు. బీజేపీకి ఎవరైతే మద్దతు ఇస్తున్నారో వారి పరిస్థితి ధృతరాష్ట్ర కౌగిలిగా మారుతుందన్నారు. ఎన్డీఏకి వత్తాసు పలుకుతున్న పార్టీలు ఈ విషయాన్ని గుర్తించాలన్నారు.

తాము మాత్రం బీజేపీకి వ్యతిరేకంగా పోరాటం చేస్తూనే ఉంటామన్నారు.బీజేపీకి అనుకూలంగా కేసీఆర్ రాజీ పడ్డాడు కాబట్టే కవిత లిక్కర్ స్కాం కేసుల నుంచి తప్పించుకుందన్నారు. జగన్ మోహన్ రెడ్డి సైతం బీజేపీతో రహస్య పొత్తులో ఉన్నాడని అందుకే ఇంత కాలం బెయిల్‌పై ఉన్నాడని అన్నారు. దేశ చరిత్రలో సుధీర్ఘ కాలం పాటు బెయిల్‌పై ఉన్నాడని, ఇప్పటి వరకు అలాంటి వారెవరూ బెయిల్‌పై లేరని అన్నారు. విదేశాలకు పోవాలంటే కోర్టులకు వెళ్లి అనుమతులు తీసుకోవాల్సిన పరిస్థితి జగన్‌ది అన్నారు. ఇండియా కూటమిని చూసి బీజేపీ భయపడుతుందని నారాయణ ధ్వజమెత్తారు. ఇండియా కూటమి సమావేశం జరగ్గానే వెంటనే ప్రత్యేక నోటిఫికేషన్ ఇచ్చి పార్లమెంట్ సమావేశాలు నిర్వహిస్తోందని ఆక్షేపించారు. రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలో వేసిన కమిటీని తాము బహిష్కరిస్తున్నామని చెప్పారు. ఈ కమిటీని అందరం కలిసికట్టుగా నిర్వీర్యం చేయాలని ఇతర పార్టీలను కోరారు. దేశం మొత్తం ఒకే పార్టీ ఉండాలని మోదీ చూస్తున్నారని అన్నారు. జమిలీ ఎన్నికలు అంటూ హడావుడి చేస్తున్నారని మండిపడ్డారు.

### ఇస్రోకు రాజకీయ రంగు పూస్తారా.?

అంతరిక్ష రంగంలో భారత ఖ్యాతిని ఇనుమడింపజేస్తున్న ఇస్రోను ప్రతి ఒక్కరూ అభినందించాలని సీపీఐ నేత నారాయణ అన్నారు. అయితే ఇస్రో విజయాలకు కూడా మతం రంగు పులమాలని ప్రధాని మోదీ చూస్తున్నారని మండిపడ్డారు. ఇస్రో కృషిని రాజకీయాలకు వాడుకునేందుకు యత్నిస్తున్నారని దుయ్యబట్టారు.

# ఐటీ నోటీసులు సాధారణమే

కరెంట్ బాదుడుపై చంద్రబాబు సెటైర్లు వేశారు. కరెంట్ కోతలు లేని చోటు లేదు, కరెంట్ బిల్లులపై ప్రభుత్వాన్ని తిట్టని నోరు లేదు, ఈ రెండు జరగని ఊరే లేదు అర్థమైందా సైకో జగన్ రెడ్డీ అని చంద్రబాబు వ్యాఖ్యానించారు. మద్య నిషేధం అని, మద్యం రేట్లు పెంచి జగన్ దోచుకుంటున్నాడని మండిపడ్డారు. జగన్ ను మళ్లీ నమ్మితే రూ.400 కరెంట్ బిల్లు రూ.4 వేలు అవుతుందని, 60 రూపాయల మందు క్వాటర్ బాటిల్ 500 అవుతుందని, దీని పై ప్రజలు అప్రమత్తం గా ఉండాలని చంద్రబాబు పిలుపునిచ్చారు.

### ఓట్లు సరి చూసుకోండి

ఓట్లు ఇప్పటి నుంచే చెక్ చేసుకోవాల్సిన పరిస్థితికి కూడా జగన్ కారణం అయ్యాడని తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. జగన్ ఎక్కడో ఆఫీస్ పెట్టి మనకు పడే అవకాశం ఉన్న ఓట్లు తీసేస్తున్నాడని చంద్రబాబు అన్నారు. దీనిపై ఎప్పటికప్పుడు ప్రతి ఇంటికి వెళ్ళి ఓట్లను చెక్ చేసి, ప్రజలకు అవగాహన కల్పించాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. యువగళం గ్రాండ్ సక్సెస్ అయ్యిందని, ఇక సైకిల్ ఆగే ప్రసక్తే లేదని, సైకిల్ అన్ స్టాపబుల్, ఇక బ్రేకులు వేసే అవసరం కూడా లేకుండా దూసుకుపోవడమేనని కార్యకర్తలను చంద్రబాబు ఉత్సాహపపరిచారు. ప్రతి నియోజకవర్గం నుంచి సైకిల్ అసెంబ్లీకి రావాలన్నారు.

### రాష్ట్రంలో రాజకీయ గాలి మారింది

తెలుగుదేశం పార్టీ ఏ కార్యక్రమం మొదలు పెట్టినా గ్రాండ్ సక్సెస్ అవుతోందని, బాదుడే బాదుడు, ఇదేం ఖర్మ వంటి కార్యక్రమాలు నిర్వహిస్తే బ్రహ్మాండంగా విజయవంతం అయ్యాయని చంద్రబాబు వ్యాఖ్యానించారు. ఏ ఎన్నికలు జరిగినా తెలుగు దేశం పార్టీ గెలుస్తుందని, 108 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మూడు సీట్లు గెల్చుకోవటం తెలుగు దేశం విజయంగా అభివర్ణించారు. ఇటీవల జరిగిన పంచాయతీ ఉప ఎన్నికల్లో కూడా తెలుగుదేశం గెలిచిందని, 30 ఏళ్ల నుంచి గెలవనిచోట కూడా గెలిచిందన్నారు. ప్రజల్లో మార్పు ప్రారంభమైందని, టీడీపీ జైత్ర యాత్ర మొదలైందని చంద్రబాబు వ్యాఖ్యానించారు.

# నేను వస్తుంటే రెచ్చగొట్టేలా ఫ్లెక్సీల ఏర్పాటు

ఏలూరు (ప్రశ్న న్యూస్) టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ యువగళం పాదయాత్ర ప్రస్తుతం ఏలూరు జిల్లా ఉంగుటూరు నియోజకవర్గంలో కొనసాగుతోంది. అయితే నిడమర్రు మండలం మందలపర్రులో ఫ్లెక్సీల వివాదం నెలకొంది. దీంతో టీడీపీ, వైసీపీ వర్గాల మధ్య తీవ్ర ఉద్రిక్తతలు ఏర్పడ్డాయి. దీనిపై నారా లోకేశ్ స్పందించారు. తన పాదయాత్రను ఒక్కరోజైనా అడ్డుకునేందుకు అనేక ప్రయత్నాలు చేస్తున్నారని తెలిపారు. పాదయాత్ర దారిలో రెచ్చగొట్టేలా ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తున్నారని ఆరోపించారు. తమ నాయకుడిని అవమానించేలా ఫ్లెక్సీలు పెడితే మాత్రం చింపేస్తామని లోకేశ్ స్పష్టం చేశారు. మీరు చేసిన అక్రమాలపై ఫ్లెక్సీలు పెట్టమంటారా జగన్.? అని ప్రశ్నించారు. ఈ సందర్భంగా సీఎం జగన్ పై విమర్శనాస్త్రాలు సంధించారు. జగన్ తెచ్చిన కొత్త పథకం 'అంధకార ప్రదేశ్' అని ఎద్దేవా చేశారు. జగన్ ది 24 గంటల విద్యుత్ ఇవ్వలేని అసమర్థ ప్రభుత్వం అని పేర్కొన్నారు. పోలవరం కుడి కాలువ మట్టి తవ్వి అమ్మేస్తున్నారని మండిపడ్డారు.

# ఎల్‌బీనగర్‌లో ప్రేమోన్మాది ఘాతుకం..! అక్కా తమ్ముడిపై దాడి.. తమ్ముడి మృతి..!

నగరంలోని ఎల్‌బీనగర్ ఆర్టీసీ కాలనీలో ఆదివారం దారుణ ఘటన జరిగింది. ప్రేమోన్మాది ప్రియురాలితో పాటు ఆమె సోదరుడిపై కత్తితో దాడికి పాల్పడ్డాడు. తీవ్ర గాయాలతో ప్రాణాలతో తమ్ముడు మృతి చెందగా.. అక్కడ ప్రాణాలతో కొట్టుమిట్టాడుతున్నది. నిందితుడిని స్థానికులు గదిలో బంధించగా.. పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సమాచారం మేరకు.. నగరంలోని ఎల్‌బీనగర్‌లో సంఘవి, ఆమె సోదరుడు పృథ్వీ ఉంటున్నారు. ఆదివారం ఓ యువకుడు ఇంట్లోకి చొరబడి దాడికి పాల్పడ్డాడు. తీవ్ర గాయాలతో బయటకు వచ్చిన ఇద్దరిని చుట్టుపక్కల వారు గమనించి.. వెంటనే ఆసుపత్రికి తరలించారు. ఆ తర్వాత నిందితున్ని ఇంట్లోనే బంధించారు. సదరు నిందితుడిని శివకుమార్‌గా గుర్తించారు. అయితే, ఈ దాడికి ప్రేమ వ్యవహారమే కారణంగా తెలుస్తున్నది. కొంతకాలంగా శివకుమార్, సంఘవి ప్రేమించుకుంటున్నారని, పెళ్లి గురించి మాట్లాడేందుకు వచ్చాడు. పెళ్లి చేసుకోవాలని ఒత్తిడి తెచ్చాడని.. ఈ క్రమంలోనే ఇద్దరి మధ్య గొడవ జరిగింది. దీంతో కోపోద్రిక్తుడైన శివకుమార్ వెంట తీసుకువచ్చిన కత్తితో దాడికి పాల్పడ్డాడు. సంఘటనా జరిగిన సమయంలోనే సంఘవి సోదరుడు పృథ్వీ ఇంట్లోనే ఉండగా.. అడ్డుకునేందుకు ప్రయత్నించగా.. అతనిపై సైతం దాడి చేశాడు. ఇద్దరికి తీవ్ర గాయాలు కాగా స్థానికులు వారిని ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందాడు. సంఘవి ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉన్నది. రామంతాపూర్ కాలేజీలో సంఘవి హోమియోపతి చదువుతుండగా.. పృథ్వీ బీటెక్ పూర్తి చేశాడు.

# పాత భవనం కూలడంతో ఇద్దరు మృతి.. నలుగురికి గాయాలు

ముంబై : మహారాష్ట్రలోని భివాండి నగరంలో రెండంతస్థుల భవనం కుప్పకూలడంతో ఇద్దరు వ్యక్తులు మరణించగా నలుగురికి గాయాలయ్యాయి. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం 45 ఏండ్ల కిందటి భవనం కూలడంతో ఆ సమయంలో ఆరుగురు వ్యక్తులు నివసిస్తుండుగా వారంతా భవనం శిధిలాల కింద చిక్కుకున్నారు. భివాండి అగ్నిమాపక దళం, ఇతర బృందాలు జాయింట్ ఆపరేష్ చేపట్టి బాధితులను కాపాడారు. వీరిలో నలుగురిని ఆస్పత్రిలో చేర్పించి చికిత్స అందిస్తుండగా, ఇద్దరు మరణించారు. మృతలను ఉజ్మా (40), ఎనిమిది నెలల చిన్నారిగా గుర్తించారు. నాలుగు దశాబ్ధాలకుపైగా నిలిచిన ఈ కట్టడం ప్రస్తుతం శిధిలావస్థకు చేరింది. ఈ భవనాన్ని ఖాళీ చేయాలని స్థానిక మున్సిపల్ కార్పొరేషన్ నివాసితులకు నోటీస్ జారీ చేసినా వారి నుంచి ఎలాంటి స్పందన రాలేదని అధికారులు చెబుతున్నారు. ఘటన సమాచారం తెలిసిన వెంటనే భివాండి ఫైర్ స్టేషన్ నుంచి అగ్నిమాపక యంత్రాలను రప్పించారు. సహాయ, పునరావస చర్యలు కొనసాగుతున్నాయని అధికారులు తెలిపారు.

# త్వరలో మార్కెట్లోకి హ్యుండాయ్ న్యూ ఐ20.. ఇవీ ఫీచర్లు..?!

దక్షిణ కొరియా ఆటో మేజర్ హ్యుండాయ్ మోటార్ ఇండియా త్వరలో మార్కెట్లో ఆవిష్కరించనున్న 'న్యూ హ్యుండాయ్ ఐ20' స్పోర్టీ లుక్‌తో వస్తోంది. హ్యుండాయ్ వెర్నా మాదిరిగా న్యూ హ్యుండాయ్ ఐ20 మోడల్ కారు రివైజ్డ్ ఫ్రంట్ గ్రిల్లె కలిగి ఉంటుంది. రివైజ్డ్ ఎల్ఈడీ హెడ్ ల్యాంప్స్ విత్ ఇంటిగ్రేటెడ్ ఎల్ఈడీ డేటైమ్ రన్నింగ్ లైట్స్, 3డీ బ్రాండ్ లోగో, కాంట్రాస్ట్ కలర్డ్ ఫ్రంట్ స్ప్లిట్టర్, ఎలక్ట్రిక్ సన్ రూఫ్ వంటి ఫీచర్లు ఉంటాయి.న్యూ హ్యుండాయ్ ఐ20 కారు డ్యుయల్ టోన్ అల్లాయ్ వీలర్స్, రేర్ డిఫ్యూజర్, రేర్ బంపర్, ఎల్ఈడీ టెయిల్ లైట్స్ వంటి ఫీచర్లు జత చేశారు. ఆటోమేటిక్ ట్రాన్స్ మిషన్ ఆప్షన్‌తో న్యూ హ్యుండాయ్ ఐ20 కారు వస్తోంది. కారు లోపల స్పోర్టీ లుక్ సీట్స్, ఐ20 బ్యాడ్జింగ్ ఉంటాయి. అడాస్ షూట్ సేఫ్టీ ఫీచర్లు, లార్జ్ టచ్ స్క్రీన్ ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్, ఆల్ డిజిటల్ ఇన్‌స్ట్రుమెంట్ క్లస్టర్, ఆటోమేటిక్ క్లైమేట్ కంట్రోల్, క్రూయిజ్ కంట్రోల్ వంటి ఫీచర్లు కూడా జత చేశారు. ఐ20 ఫేస్ లిఫ్ట్ కారు 1.2 లీటర్ల పెట్రోల్ ఇంజిన్, 1.0 లీటర్ల టర్బో పెట్రోల్ మోటార్ ఆఫర్ కూడా ఉంటుంది. స్టాండర్డ్ 5-స్పీడ్ మాన్యువల్ ట్రాన్స్ మిషన్, సీవీటీ, డీసీటీ ట్రాన్స్ మిషన్ ఆప్షన్లలో లభిస్తుంది.


# మద్యం ప్రియులకు షాక్..

## వరుసగా ఐదు రోజులు వైన్ షాపులు బంద్..

న్యూఢిల్లీ: ఢిల్లీలో మద్యం ప్రియులకు బ్యాడ్ న్యూస్. దేశ రాజధానిలో వరుసగా ఐదు రోజులపాటు వైన్ షాపులు మూతపడనున్నాయి. శ్రీకృష్ణ జన్మాష్టమి , జీ20 సమావేశాల సందర్భంగా ప్రభుత్వ సెలవులు ప్రకటించింది. దీంతో ఈ నెల 6 నుంచి 10వ తేదీ వరకు వైన్ షాపులు బందవనున్నాయి. హస్తినలో సెప్టెంబర్ 9, 10 తేదీల్లో జీ20 శిఖరాగ్ర సమావేశాలు జరుగనున్నాయి. దీంతో కేంద్ర ప్రభుత్వం ఈ నెల 8 నుంచి 10 వరకు పబ్లిక్ హాలిడేగా ప్రకటించింది. ఆ మూడు రోజులు మార్కెట్లు, దుకాణాలు, పాఠశాలలు, బ్యాంకులతోపాటు మద్యం దుకాణాలు కూడా మూతపడనున్నాయి. ఇక శ్రీకృష్ణ జన్మాష్టమి నేపథ్యంలో సీఎం కేజ్రీవాల్ ప్రభుత్వం ఈ నెల 6, 7 తేదీల్లో మద్యం దుకాణాలు బంద్ చేయాలని ఆదేశించింది. దీంతో వరుసగా ఐదు రోజులపాటు వైన్ షాపులు క్లోజ్ కానున్నాయి. ఈ నేపథ్యంలో వరుస సెలవుల కారణంగా మద్యం దుకాణాల వద్ద జనాలు బారులు తీరుతున్నారు. గత వారం రోజులుగా రాజధానిలో మద్యం అమ్మకాలు ఒక్కసారిగా పెరిగిపోవడం విశేషం.

# బ్లాక్ బస్టర్ సినిమాను మిస్ చేసుకున్న ప్రభాస్

## ఆ సినిమా చేసుంటేనా డార్లింగ్ క్రేజ్ వేరే లెవల్లో ఉండేది..!



తినే ప్రతీ మెతుకు మీద మన పేరు రాసుండాలి అని సాధారణంగా అంటుంటారు. అదే విధంగా హీరోల దగ్గరికి వచ్చే ప్రతీ కథపై వాళ్ల పేర్లు రాసుండాలి అని ఇండస్ట్రీలో అంటుంటారు. చేతులు మారిన కథలు టాలీవుడ్‌లో బోలెడున్నాయి. ఒక హీరో వద్దనుకున్న కథ మరో హీరో చేసి బ్లాక్ బస్టర్ కొట్టిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. కాగా గతంలో ప్రభాస్ వద్దనుకున్న కథను మరో హీరో చేసి వంద కోట్ల హీరోగా తమిళనాట తిరుగులేని గుర్తింపు తెచ్చుకున్నాడు. ఇంతకీ ఆ వంద కోట్లు కొల్లగొట్టిన హీరో ఎవరా అనుకుంటున్నారా? ఆయనే జయం రవి. చిరంజీవితో గాడ్‌ఫాదర్ తీసిన మోహన్‌రాజా తమ్ముడు ఆయన. జయంరవి కెరీర్‌ను నిలబెట్టిన సినిమా తని ఒరువన్. ఈ సినిమా దర్శకుడు మోహన్ రాజా తని ఒరువన్ కథ ప్రభాస్ కోసమే రాసుకున్నానని, అయితే అప్పటికే ఆయన ఓ లవ్ స్టోరీని విని దానికి కమిట్ అయిపోయాడని చెప్పాడు. దాంతో అదే కథను జయం రవితో తీసి తమిళనాట సరికొత్త రికార్డులు నెలకొల్పాడు. అయితే ప్రభాస్ ఆ కథ విన్నది డార్లింగ్ సినిమా టైమ్‌లో. ఇక తని ఒరువన్ వచ్చింది 2015లో. అంటే దాదాపు ఐదారేళ్ల పాటు ఈ సినిమా కథతోనే మోహన్ రాజా ట్రావెల్ అయ్యాడు. నిజానికి అప్పుడు ఈ సినిమా చేయకపోవడమే బెటర్ అయిందని కొందరు ఫ్యాన్స్ అంటున్నారు. ఎందుకంటే ప్రభాస్‌కు డార్లింగ్ సినిమా యూత్, ఫ్యామిలీ ఆడియెన్స్‌లో ఓ రేంజ్‌లో ఫాలోయింగ్ తెచ్చిపెట్టింది. అప్పటివరకు వరుస ఫ్లాపుల్లో ఉన్న ప్రభాస్‌కు కెరీర్‌లో ఎలాంటి సినిమా పడితే సాలిడ్ పాపులారిటీ వస్తుందో అలాంటి సినిమానే డార్లింగ్ రూపంలో ప్రభాస్‌కు వచ్చి పడింది. అయితే మరికొందరు ఫ్యాన్స్ మాత్రం తని ఒరువన్ చేసుంటే ప్రభాస్ కెరీర్‌లో ఓ గొప్ప చిత్రంగా నిలిచిపోయేదని అంటున్నారు. ఏదేమైనా తని ఒరువన్ కథను మిస్ చేసుకున్నాడంటే బ్యాడ్ లక్ అనే చెప్పాలి. సినిమా హిట్టు ఫట్టు సంగతి పక్కన పెడితే తెలుగులో అలాంటి సినిమా ప్రభాస్ చేశాడని ఫ్యాన్స్ గర్వంగా చెప్పుకోవడానికి ఉండేది. ఇదే సినిమాను రామచరణ్ ధృవగా రీమేక్ చేసి బంపర్ హిట్ కొట్టాడు. అయితే రీమేక్ అని పక్కన తోక ఉండటంతో మన హీరో చేసిన.. సాంబార్ బ్యాచ్ మాత్రం అదే పనిగా రీమేక్ సినిమా తీసి హిట్టు కొట్టాడు అంటూ ఎద్దేవ చేస్తుంటారు. ఆ విషయానికొస్తే మన సినిమాలను రీమేక్ చేసి అక్కడ తిరుగులేని స్టార్‌లుగా ఎదిగిన తమిళనటులు ఎందరో ఉన్నారు.

# నవీన్ పొలిశెట్టి కొత్త సినిమాకు దర్శకుడు చేంజ్?




నవీన్ పొలిశెట్టిని స్క్రీన్‌పై చూసి రెండేళ్లయ్యింది. జాతిరత్నాలు వంటి అరి వీర భయంకర హిట్ తర్వాత నవీన్ మరో సినిమా చేయలేదు. ఈ మధ్య కాలంలో పెద్ద హీరోలే రెండేళ్లు స్క్రీన్‌పై కనబడక పోతే వాళ్ల సినిమాలు వస్తున్న సంగతే మర్చిపోతుంటారు. అలాంటిది అప్ కమింగ్ హీరో నవీన్ లాంటి వారు ఏటా ఓ సినిమాలో కనిపిస్తేనే వాళ్ళ సినిమాలు అంతో ఇంతో క్రేజ్ ఉంటుంది. నవీన్ దురదృష్టం ఎలా ఉందంటే.. జాతి రత్నాలు టైమ్‌లోనే రెండు సినిమాలను పట్టాలెక్కించాడు. అవి రెండూ ఇప్పటివరకు పూర్తి రిలీజ్ కాలేకపోయాయి. ముఖ్యంగా రెండేళ్ల కిందట ప్రకటించిన అనగనగా ఒక రాజు సినిమా పరిస్థితి అయితే మరీ దారుణం. ఈ సినిమా మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి కంటే ముందే పట్టాలెక్కించాడు. ఏడాది కిందట సినిమా తాలుకూ టైటిల్ టీజర్‌ను కూడా రిలీజ్ చేశాడు. దానికి సూపర్ రెస్పాన్సు కూడా వచ్చింది. అయితే షూటింగ్ కొంత జరుపుకున్న తర్వాత అవుట్ పుట్ విషయంలో నవీన్ సాటీస్‌ఫై అవ్వలేదట. దాంతో దర్శకుడిని మార్చినట్లు తెలుస్తుంది. ముందుగా ఈ సినిమాకు కళ్యాణ్ శంకర్ దర్శకుడు. కానీ ఇప్పుడీ సినిమా ఆ దర్శకుడి చేతిలో లేదని ఇన్‌సైడ్ టాక్. అయితే ముందుగా చేసుకున్న అగ్రిమెంట్ ప్రకారం సితార సంస్థ అతనితో ఓ సినిమా చేయాల్సి ఉండగా.. మ్యాడ్ అనే కాలేజీ కుర్రాళ్లతో ఓ సినిమా రూపొందించారు. ఇటీవలే రిలీజైన ఈ సినిమా టీజర్‌కు ఊహించని స్థాయిలో రెస్పాన్స్ వచ్చింది. పలు సినిమాల తాలుకూ థీమ్‌లు గుర్తొచ్చినా.. లోపల కంటెంట్ కొత్తగా ఉంటే మట్టుకు హ్యాపీడేస్ రేంజ్‌లో హిట్టవడం ఖాయం. కాగా ప్రస్తుతం అనగనగా ఓ రాజుకు బ్రేకులు పడ్డాయట. వీలైనంత త్వరగా కొత్త దర్శకుడిని ఈ ప్రాజెక్ట్‌లోకి స్వాగతించాలని మేకర్స్ విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. మరో వైపు నవీన్ కొత్త సినిమా మిస్ శెట్టి.. మిస్టర్ పొలిశెట్టి వచ్చే వారం రిలీజ్ కానుంది. అయితే ఇప్పటివరకు ఈ సినిమాపై చెప్పుకోదగ్గ హైప్ లేదు. టీజర్, ట్రైలర్‌లు సైతం ఆహా ఓహో అనే రేంజ్‌లో లేవు. ప్రమోషన్‌లు సౌండ్ కూడా వినిపించడం లేదు. అనుష్క హీరోయిన్‌గా నటిస్తున్న ఈ సినిమాకు మహేష్‌బాబు పచ్చిగొల్ల దర్శకుడు.

# దయచేసి ‘జవాన్’ ఎంట్రీ సీన్ మిస్ అవ్వకండి



షారుఖ్‌ఖాన్ బాలీవుడ్ బాద్‌షా నటుడు షారుఖ్‌ఖాన్ నటిస్తున్న తాజా యాక్షన్ ఎంటర్‌టైనర్ ‘జవాన్’ అట్లీ దర్శకత్వంలో రెడ్ చిల్లీస్ ఎంటర్‌టైన్‌మెంట్ సమర్పణలో గౌరీ ఖాన్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. దయచేసి ‘జవాన్’ ఎంట్రీ సీన్ మిస్ అవ్వకండి : షారుఖ్‌ఖాన్ బాలీవుడ్ బాద్‌షా నటుడు షారుఖ్‌ఖాన్‌నటిస్తున్న తాజా యాక్షన్ ఎంటర్‌టైనర్ ‘జవాన్’ అట్లీ దర్శకత్వంలో రెడ్ చిల్లీస్ ఎంటర్‌టైన్‌మెంట్ సమర్పణలో గౌరీ ఖాన్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సెప్టెంబరు 7న ప్రపంచ వ్యాప్తంగా ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇక ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదలైన ఫస్ట్ లుక్‌తో పాటు, టీజర్, ట్రైలర్‌లకు ప్రేక్షకుల నుంచి వీర లెవల్లో రెస్పాన్స్ వచ్చింది. ఇక జవాన్ కోసం ముందస్తు టిక్కెట్ బుకింగ్స్ శుక్రవారం ప్రారంభ కాగా.. బుకింగ్స్ ప్రారంభమైన గంట వ్యవధిలోనే ఏకంగా 42 వేల టికెట్స్ బుక్ అయ్యాయి. ఇదిలా ఉండగా.. ఈ మూవీ టికెట్స్ హాంగ్‌కాంగ్‌లో బుక్ చేసుకున్న ఓ షారుఖ్ అభిమాని ట్విట్టర్‌లో షారుఖ్‌ఖాన్‌ను ట్యాగ్ చేస్తూ.. జవాన్ మూవీ నుంచి స్పాయిలర్ అలర్ట్ ఇవ్వమని కోరాడు. దీనికి షారుఖ్ రిప్లయ్ ఇస్తూ.. ”దయచేసి ఎంట్రీ సీన్ మిస్ అవ్వకండి. సమయానికి ఉండండి” అంటూ ట్వీట్ చేశాడు.

# ఏదో పొరపాటున యాక్టర్‌ను అయిపోలేదు..




## అసలు విషయం బయటపెట్టిన డీజే టిల్లు ఫేమ్ నేహాశెట్టి

ఏ ముహూర్తంలో టిల్లూ ఈ మాటన్నాడో గానీ, తెలుగు యువతంతా రాధిక కబుర్లలోనే మునిగిపోయారు. సామాజిక మాధ్యమాల్లో ఈ కన్నడ కస్తూరి రీల్స్ మహారాణి అయ్యింది. నటిగా తన ప్రతిభను నిరూపించుకున్న నేహా శెట్టి ఇప్పుడు కాస్త బిజీ అంటున్నది. ‘డీజే టిల్లూ’ తర్వాత ఏడాదిన్నర గ్యాప్‌తో వరుసగా మూడు సినిమాలతో బాక్సాఫీస్‌పై దండెత్తి వస్తున్న ఈ టిల్లూ బ్యూటీ చెప్పిన సంగతులు చదివేయండి..నేను ఏదో అవ్వాలనుకొని యాక్టర్ అయిపోలేదు. చిన్నప్పటి నుంచి నటి కావాలని బలంగా కోరుకునేదాన్ని. అందుకు తగ్గట్టుగా నా కెరీర్ ప్లాన్ చేసుకున్నా. అమెరికాలోని న్యూయార్క్ ఫిల్మ్ అకాడమీలో నాలుగు నెలలు యాక్టింగ్‌లో శిక్షణ కూడా తీసుకున్నా. ఇండియాకు వచ్చాక కన్నడలో మొదటి అవకాశం వచ్చింది.‘మెహబూబా’ తెలుగులో నా మొదటి సినిమా. 2018లో పూరి జగన్నాథ్ దర్శకత్వంలో మీకు పరిచయమయ్యా. ఆ సినిమా ఫలితం గురించి పక్కనపెడితే తెలుగువారి ఆదరణ నాకు కొండంత బలాన్నిచ్చింది. అవకాశాల కోసం ప్రయత్నాల్లో ఉన్న తరుణంలోనే కరోనా వచ్చిపడింది. లాక్‌డౌన్ కారణంగా ఆదిలోనే నా కెరీర్‌కు కామా పడ్డట్టయింది. కొవిడ్ తగ్గుముఖం పట్టాక ‘డీజే టిల్లు’తో సూపర్‌హిట్ చిత్రం నా ఖాతాలో పడింది.సినిమాల్లోకి రావడం అంత ఈజీగా ఏం జరగలేదు. ‘మెహబూబా’ తర్వాత ‘గల్లీ రౌడీ’ కూడా మంచి బ్రేక్ ఇచ్చింది.

‘మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచ్‌లర్’ ఓకే! ‘డీజే టిల్లు’తో మంచి ఫాలోయింగ్ వచ్చింది. ‘రాధిక’ పాత్ర పేరుతోనే పిలుస్తున్నారు. అంతగా ఫేమస్ అయిపోయింది ఆ క్యారెక్టర్. నా కెరీర్‌కు ఊపునిచ్చిన సినిమా అది.

# రెండు రోజుల్లోనే హాఫ్ సెంచరీ కొట్టేసిన ఖుషీ






ఎట్టకేలకు విజయ్ దేవరకొండ హిట్టు కొట్టేశాడు. దాదాపు ఐదేళ్ళుగా వరుస వైఫల్యాలతో నిరాశలో ఉన్న రౌడీ స్టార్‌కు ఖుషీ మంచి బూస్టప్ ఇచ్చింది. ముఖ్యంగా లైగర్ వంటి అల్ట్రా డిజాస్టర్ తర్వాత విజయ్‌కు సాలిడ్ హిట్టు పడింది. శివ నిర్వాణ దర్శకత్వం వహించిన ఈ సినిమాకు ముందు నుంచి ఫ్యామిలీ ఆడియెన్స్‌లో మంచి హైప్ నెలకొంది. దానికి తగ్గట్లే పాటలు, ట్రైలర్ ప్రతీది అంతకంతకూ అంచనాలు పెంచుకుంటూ వచ్చాయి. దానికి తగ్గట్లే సినిమాకు ఆడియెన్స్ నుంచి మంచి రెస్పాన్స్ వస్తుంది. ఆహా ఓహో అనే రేంజ్‌లో లేదు కానీ.. ఒక్కసారి చూసేయొచ్చు అనే విధంగా ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు.ఇక చాలా రోజుల తర్వాత ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ సినిమా రావడంతో ఆడియెన్స్ థియేటర్‌లకు పరగులు పెడుతున్నారు. పైగా తెలుగునాట ఈ సినిమా తప్పితే మరో ఆప్షన్ కూడా కనిపించడం లేదు. దాంతో తొలిరోజు రూ.30 కోట్ల గ్రాస్‌ను కలెక్ట్ చేసి ఔరా అనిపించింది. ఇక రెండో రోజు కూడా రూ.20 కోట్ల రేంజ్‌లో కలెక్షన్లు సాధించి.. రెండు రోజుల్లోనే హాఫ్ సెంచరీ కొట్టేసింది.

ఈ సినిమా బ్రేక్ ఈవెన్ కావాలంటే మరో హాఫ్ సెంచరీ కొట్టాల్సి ఉంటుంది. ఆదివారం బుకింగ్స్ కూడా భారీ రేంజ్‌లోనే ఉన్నాయి. సోమవారం నుంచి ఈ సినిమాకు అసలైన పరీక్ష మొదలు కానుంది. ఏమున్న వచ్చే వారంలోపే ఈ సినిమా ఎంత రాబడితే అంత మంచిది. ఎందుకుంటే వచ్చే వారం జవాన్‌తో పాటు మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి సినిమాలు రిలీజ్ కాబోతున్నాయి. దాంతో ఎంత లేదన్నా సగం థియేటర్‌లు వాటికి ఇచ్చేయాల్సి ఉంటుంది. ఆపై వాటికి పాజిటీవ్ టాక్ వస్తే.. ఖుషీ సినిమా డల్ అవడం పక్కా. ఈ లోపే ఖుషీ బ్రేక్ ఈవెన్ మార్కును దాటాల్సి ఉంటుంది. శివ నిర్వాణ దర్శకత్వం వహించిన ఈ సినిమాలో విజయ్‌కు జోడీగా సమంత నటించింది.

# రజనీకాంత్‌కు రూ.200 కోట్ల రెమ్యునరేషన్.. నిజమా పుకారా?



ఇప్పటికిప్పుడు ఇండియాలో అత్యధిక రెమ్యునరేషన్ తీసుకునే నటుడు ఎవరని గూగుల్‌ని అడిగినా ప్రభాస్ పేరే చెప్తుంది. ఆయన కాకుండా అల్లు అర్జున్, షారుఖ్ ఖాన్, విజయ్ దలపతి ఇలా పలు పేర్లు వినిపిస్తుంటాయి. అయితే ఊహించని విధంగా ఇప్పుడు సూపర్ స్టార్ పేరు టాప్ ప్లేస్‌కి వచ్చేసింది. ఒకప్పుడు హైయెస్ట్ పేయిడ్ యాక్టర్ ఎవరంటే మరో మారు ఆలోచించకుండా రజనీకాంత్ పేరే చెప్పేవారం. పుష్కరకాలం కిందటే రజనీ రెమ్యునరేషన్ అటు ఇటుగా రూ.45-50 కోట్ల మధ్యలో ఉండేదట. కాగా ఆ తర్వాత వరుస ఫ్లాపులు రావడంతో ఆయన క్రేజ్ కాస్త తగ్గింది. అయితే ఇప్పుడు మళ్లీ జైలర్‌తో జై అని లేచాడు. ఏడు పదుల వయసు దాటిన రజనీ.. జైలర్ కోసం ముందుగా రూ.100 కోట్ల రెమ్యునరేషన్ అందుకున్నాడట. ఇక జైలర్ ఊహించని రేంజ్‌లో లాభాలు తెచ్చిపెట్టడంతో కళానిధి మారన్ జైలర్ లాభాల్లో కొంత షేర్‌ను గిఫ్ట్‌గా ఇచ్చాడట. ఆ కొంత మొత్తం రూ.110 కోట్ల అని చెన్నై టాక్. మొత్తంగా చూసుకుంటే రజనీ జైలర్ సినిమాకు అందుకున్న మొత్తం రూ.210 కోట్లు. ఇందులో నిజమెంతుందో తెలియదు కానీ రెండు రోజులుగా సోషల్ మీడియాలో దీనిపైనే పెద్ద ఎత్తున చర్చలు జరుగుతున్నాయి. వీటితో పాటుగా అధనంగా %దీవీజౌ% కారును కూడా గిఫ్ట్‌గా ఇచ్చాడట. ఇదే నిజమైతే గనుక ఇండియాలో అత్యధిక పారితోషికం అందుకున్న నటుడిగా రజనీ సరికొత్త రికార్డు సృష్టించిన్నట్లే. పలువురు హాలీవుడ్ హీరోలను సైతం రెమ్యునరేషన్‌లో రజనీ డామినేట్ చేస్తున్నాడు. నిజానికి ఈ సినిమా సన్ నెట్‌వర్క్ అధినేత కళానిధి మారన్‌కు మాములు లాభాలు తెచ్చిపెట్టలేదు. తంతే బంగారు బుట్టలో పడ్డట్లు కోట్లకు కోట్లు లాభాలు అర్జించాడు. యాక్షన్ థ్రిల్లర్ నేపథ్యంలో తెరకెక్కిన ఈ సినిమాకు నెల్సన్ దిలీప్ కుమార్ దర్శకత్వం వహించాడు. ఇక ఈ సినిమా సెప్టెంబర్ 7నుంచి ప్రైమ్‌లో స్ట్రీమింగ్ కానుంది.

# సర్వే నెం 62లో


# కబ్జాచేసి అక్రమ నిర్మాణాలు.?

- ప్రభుత్వ స్థలం కబ్జాపై మేయర్ కార్పొరేటర్ల, మౌనం ఎందుకో.?
- చర్యలు తీసుకోవడంలో బాధ్యతారహిత్యంగా వ్యవహరిస్తున్న కమిషనర్ ఇస్లావత్ నమ్య నాయక్
- పీర్జాదిగూడ టౌన్ ప్లానింగ్ కార్యాలయంలో పర్మిషన్ పత్రాలు లేవంటా.?
- 272 గజాల స్థలంలో పూర్తి కావస్తున్న ఇంటి నిర్మాణం
- లంచాలు తీసుకొని మౌనం వహిస్తున్న కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారులు
- నోటీసుల పేరుతో కాలయాపన అధికారులకు కావలసింది అందిందా.?





**మేడిపల్లి ( ప్రశ్న న్యూస్ )** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ లో అవినీతి అక్రమాలు రాజ్యమేలుతున్నాయి. ప్రభుత్వ భూములు ఏదేచ్చగా కాబ్జా చేసి బహుళ అంతస్తుల నిర్మాణాలు చేపడుతున్నా అధికారులు చర్యలు తీసుకోకపోవడం వెనుక లంచాలే కారణమని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ భూములు,ఇనాం భూములు,బఫర్ జోన్లు, కుంటలు,చెర్వులు,దేవాలయ భూములు,చివరికి స్మశానాలను కూడా వదలని భూ బకాసురులకు స్థానిక ప్రజాప్రతినిధులు తోడు కావడంతో ఇక భూములు ఎక్కడ మిగులుతాయి.కంచే చేను మేస్తే అనే చందంగా ప్రభుత్వ భూములు కాపాడాల్సిన ప్రజా ప్రతినిధులు, అధికారులే మింగేస్తుంటే ప్రభుత్వ ఆస్తులు ఎక్కడ మిగులుతాయి.ఇంత జరుగుతున్నా కార్పొరేటర్లు మేయర్, డిప్యూటీ మేయర్ మౌనం వహించడం పై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మేయర్, అధికారులే కబ్జాలను ప్రోత్స యిస్తుండడంతో ప్రత్యక్షంగా కబ్జాదారులు పరోక్షంగా ప్రజాప్రతినిధులు అధికారులు కోట్లు వెనకేసుకుంటున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. అందినకాడికి దోచుకుంటూ కబ్జాదారులకు బాసటగా నిలుస్తూ వారికి ఉచిత సలహాలు ఇస్తూ ఇస్తున్నారు. అధికార బలాన్ని ఉపయోగించి కబ్జాదారులకు పూర్తిగా సహకరిస్తున్నారు మన ప్రజాప్రతినిధులు. ఇలా అక్రమంగా సంపాదించినకోట్లాది రూపాయలు వెనకేసుకుంటున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో ప్రభుత్వ స్థలాలు,పార్కులు కాపాడాలంటే పెద్ద యుద్ధమే చేయాల్సి రావడం దురదృష్టం.మేడిపల్లి మండల తాసిల్దార్ కార్యాలయ పరిధిలో ఉన్న సర్వే నెంబర్ 62 లో 56 ఎకరాలు రాచకొండ కమిషనరేట్ కు కేటాయించగా ఇప్పటివరకు అది సురక్షితంగా ఉన్నది అనుకున్న పోలీసు శాఖ కి రెవెన్యూ శాఖ అధికారుల అవినీతికి ఆ స్థలం మాయం కావడం ఖాయమని స్థానికులు హెచ్చరిస్తున్నారు. ప్రజా ప్రతినిధుల కనుసైగల్లో కబ్జారాయుళ్ల కళ్ళు ఆ స్థలంపైన పడి దానిని ఎలాగో అలాగా స్వాహాచేయాలని ఒక్కసారి కాకుండా బౌండరీల వద్ద మెల్లమెల్లగా చొచ్చుకపోవడంలో చేసిన ప్రయత్నంలో భాగంగా దాదాపుగా 800 గజాలు వరకు చేజికించ్చుకున్నట్లు సమాచారం. 800 గజాల ప్రభుత్వ స్థలం కబ్జా చేయడానికి ఒక ప్రముఖ నాయకుడు తెర వెనుక బాగోతం నడిపిస్తున్నట్టు స్థానికులు గుసగుసలాడుతున్నారు. 800 గజాల స్థలంలో సుమారు 272 గజాల స్థలం ప్రైవేటు వ్యక్తులు నకిలీ రిజిస్ట్రేషన్ పత్రాలతో అక్రమంగా కబ్జాచేసి ఏదేచ్ఛగా అంతస్తులు మీద అంతస్తులు నిర్మాణం చేస్తుంటే ఈ విషయం స్థానిక కార్పొరేటర్, అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదు. కబ్జాని అడ్డుకోవలసిన స్థానిక కార్పొరేటర్ అక్రమార్కులతో చేతులు కలిపి తమకేమీ సంబంధం లేదన్నట్టు అడ్డుకోవడం తన బాధ్యత కాదన్నట్లుగా వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వాస్తవానికి ఈ కబ్జాలలో మేయర్ హస్తం ఉందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.



లంచాలు ఇవ్వలేని నిరుపేదలు చిన్న ఇల్లు కట్టుకుంటే నాయకులు అధికారులు వాలి పోయే పరిస్థితి పిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో జరుగుతున్నది. అట్లాంటిది ఏకంగా 272 గజాల ప్రభుత్వ స్థలంలో ప్రైవేటు వ్యక్తులు పాగావేసి అక్రమ నిర్మాణాలు సాగిస్తుంటే రెవిన్యూ మున్సిపల్ అధికారులు చోద్యం చూస్తున్నారు అంటే ఎంత భారీ స్థాయిలో లంచాలు తీసుకున్నారో అని ప్రజలు విమర్శలు గుప్పిస్తున్నారు. సర్వేనెంబర్ 62 లో 800 గజాలు కబ్జాకు గురైంది అనే విషయం మేయర్ కు కార్పొరేటర్లకు తెలిసి ప్రోత్సహించడం స్థానిక నాయకుడి హస్తం ఉందని బాహాటంగానే ప్రజలు





చెబుతున్నప్పటికీ దీన్ని పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉందని ప్రజలు వాపోతున్నారు. సర్వే నెంబర్ 62 లో ఇంటి నిర్మాణం జరుపుతూ సర్వేనెంబర్ 74 లో ఉన్నట్టు చూపించి ఇంటి నిర్మాణం జరుపుకోవడం పలువురుని ఆశ్చర్యానికి గురి చేస్తుంది. ఇదే విషయాన్ని పాత కమిషనర్ దృష్టికి తీసుకెళ్తే నోటీసులు ఇవ్వకుండానే కాలయాపన చేయడం వల్ల అతను ట్రాన్స్ఫర్ పై వెళ్లిపోవడం జరిగింది. వచ్చిన నూతన కమిషనర్ దృష్టికి తీసుకెళ్లగా తను కూడా నోటీసులు ఇచ్చామని అతి త్వరలో కూల్చి వెస్తామని చెప్తున్నప్పటికీ ఇప్పటివరకు చర్యలు తీసుకోకపోవడం వెనక ఆర్థిక లావాదేవీలే కారణమా లేక ప్రజాప్రతినిధుల రాజకీయ వద్దులే కారణమా అన్నది అర్థం కాని పరిస్థితి. అధికారులు ప్రజాప్రతినిధులు మామూళ్లతో మానవహిస్తూ ఉండడం వల్ల నిర్మాణదారుడు ఏదేచ్ఛగా అక్రమ నిర్మాణాన్ని కొనసాగిస్తూ ఎవరు నన్ను ఏం చేయలేరన్న ధీమాతో వ్యవహరించడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తుంది. మరి అధికారులకు ప్రజాప్రతినిధులకు లంచాలు ఇస్తే పరిస్థితి గిట్లే ఉంటది. ఇప్పటికైన కమిషనర్ ఇస్లావత్ నమ్య నాయక్ స్పందించి సకాలంలో చర్యలు తీసుకోకపోతే ఇటువంటి అక్రమ నిర్మాణాల జోరు పెరుగుతుందని స్థానిక ప్రజలు సూచిస్తున్నారు. ప్రభుత్వ స్థలంలో నిలుస్తున్న అక్రమ నిర్మాణాన్ని కూల్చివేసి కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని అధికారులు కాపాడుతారో.? లంచాలు తీసుకున్నాము కదా మనకెందుకులే అని వదిలేస్తారో వేచి చూడాలి.

## చంద్రయాన్‌కు జోలపాడిన

# ఇస్రో శాస్త్రవేత్తలు..

- చంద్రుడి దక్షిణ ధ్రువంపై తగ్గుతున్న వెలుగులు
- రోవర్‌లోని ఏపీఎక్స్ఎస్, లిబ్స్ పరికరాలను స్విచ్ఛాఫ్ చేసిన శాస్త్రవేత్తలు
- శివశక్తి పాయింట్ వద్ద ఈ నెల 22న మళ్లీ సూర్యోదయం
- అప్పుడు మళ్లీ యాక్టివేట్ అయితే అద్భుతమే



**న్యూఢిల్లీ ( ప్రశ్న న్యూస్ ):** జాబిల్లి దక్షిణ ధ్రువంపై దిగి పరిశోధనలు చేసి విలువైన సమాచారం సేకరించిన విక్రమ్ ల్యాండర్, ప్రజ్ఞాన్ రోవర్‌లు నిద్రాణస్థితిలోకి వెళ్లిపోయాయి. రోవర్ తన లక్ష్యాలను పూర్తి చేసుకుందని, శనివారం రాత్రి దానిని సురక్షిత ప్రదేశంలో నిలిపి నిద్రాణస్థితిలోకి పంపినట్టు ఇస్రో చైర్మన్ సోమనాథ్ తెలిపారు. అందులోని ఏపీఎక్స్ఎస్, లిబ్స్ పరికరాలను స్విచ్ఛాఫ్ చేసినట్టు పేర్కొన్నారు.

# అక్రమ షేడ్ నిర్మాణానికి కొమ్ముకాస్తున్న అధికారులు

### ఏలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా ఏదేచ్ఛగా షేడ్ నిర్మాణం



ఎల్ బి నగర్ (ప్రశ్న న్యూస్) అక్రమ నిర్మాణాలకు ఎల్బీనగర్ జోన్ కేంద్ర బిందువుగా మారిపోయింది. చట్టం నియమ నిబంధనలు తుంగలో తొక్కుతూ అందిన కాడికి చీకటి ముడుపులు తీసుకొని చట్టపరమైన చర్యలు తీసుకోకుండా కాలయాపన చేయడం పరిపాటిగా మారిపోయింది. ఎల్బీనగర్ నియోజకవర్గం బి.ఎన్.రెడ్డి డివిజన్ పరిధిలోని ప్లాట్ నెంబర్ 152, సర్వే నెంబర్ 38,39 సామ నగర్ లో ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించి ఏదేచ్ఛగా తమ ఇష్టానుసారంగా షేడ్ నిర్మాణం పనులు కొనసాగిస్తున్నారు. కొందరు ఈ అక్రమ నిర్మాణంపై ఫిర్యాదులు వచ్చిన అటు వైపు కన్నెత్తి చూడని టౌన్ ప్లానింగ్ అధికారులు. అందుకు కారణం అందుకున్న చీకటి ముడుపులేనా అని కొందరు సామాజిక కార్యకర్తలు టౌన్ ప్లానింగ్ అధికారులను ప్రశ్నిస్తున్నారు. ఈ అక్రమ షేడ్ నిర్మాణం పై అధికారులు స్పందించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సామాజిక కార్యకర్తలు కోరుతున్నారు.ఈ అక్రమ షేడ్ నిర్మాణం పట్ల అధికారులు ఏ విధంగా స్పందిస్తారో చట్టం చూట్టం లా మారిపోతుందా.? లేక, చట్టం తన పని తాను చేసుకుంటూ పోతుందా మరో కథనంలో చూద్దాం.

## కాంగ్రెస్ కంచుకోట

# ఖైరతాబాద్ బరిలో రోహిన్ రెడ్డి

- దానంను ఓడించేందుకు రోహిన్ రెడ్డికే టిక్కెట్ ఇవ్వాలని పార్టీ యోచన
- టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో పనిచేస్తామన్న డీసీసీ
- ఈసారి మహానగరంలో అధిక సీట్లు సాధించనున్న కాంగ్రెస్ ప్లాన్

**( ఆర్ కె- ప్రశ్న న్యూస్ బ్యూరో )**

హైదరాబాద్ మహానగరం పరిధిలోని 15 నియోజకవర్గాల్లో ఖైరతాబాద్ ఒకటి.కాంగ్రెస్ కంచుకోటలో దాదాపుగా పార్టీ అసెంబ్లీ టిక్కెట్ రోహిన్ రెడ్డికే ఖరారు అవుతున్నట్లు పార్టీ వర్గాల్లో జోరుగా చర్చ జరుగుతోంది. దీంతో మరోసారి ఖైరతాబాద్‌లో కాంగ్రెస్ హవా కొనసాగనుందని గాంధీభవన్ వర్గాలు అంటున్నాయి. దానంను ఓడించేందుకు రోహిన్ రెడ్డి కసరత్తు

కాంగ్రెస్ పార్టీ కష్టాల్లో ఉంటే వదిలేసి కారెక్కిన (బీఆర్ఎస్) దానం నాగేందర్ ను ఈసారి ఎలాగైనా ఓడించాలన్న లక్ష్యంతో నియోజకవర్గ ప్రజలు కోరుకుంటున్నట్లు తెలుస్తోంది. పీజేఆర్ తర్వాత కాంగ్రెస్ నుంచి ఎమ్మెల్యే అయిన దానం నాగేందర్ అవకాశవాద రాజకీయాల కోసం కాంగ్రెస్ ను వదిలిపెట్టారు. దీంతో ఖైరతాబాద్ కాంగ్రెస్ ఖాళీ అయ్యింది. అయితే టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షుడిగా బలమైన నాయకుడు రేవంత్ రెడ్డి పార్టీ పగ్గాలు చేపట్టాక ఆ పార్టీ అనూహ్యంగా పుంజుకుంది. పార్టీకి మళ్లీ పునర్వైభవం వచ్చే అవకాశాలున్నట్లు నియోజకవర్గ ప్రజలు భావిస్తున్నారు.

### ఉత్తమ్ హయాంలో ఓడిన దాసోజు

2018 ఎన్నికల్లో ఉత్తమకుమార్ రెడ్డి టీపీసీసీ చీఫ్ గా, పార్టీ జాతీయ అధికార ప్రతినిధిగా ఉన్న దాసోజు శ్రవణ్ కుమార్‌కి టిక్కెట్ ఇచ్చారు. చివరి నిమిషంలో టిక్కెట్ దక్కడంతో బీ ఫామ్ తీసుకుని ఖైరతాబాద్‌లో అడుగు పెట్టారు. దాసోజుకి ఖైరతాబాద్‌పై అవగాహన లేకున్నా ప్రచారంలో దిగి దానం నాగేందర్ చేతిలో పోరాడి ఓడారు. తర్వాత నిజయోజకవర్గాన్ని బలోపేతం చేయలేకపోయారు.

### ప్రజలకు దగ్గరైన రోహిన్ రెడ్డి

ఈ పరిస్థితుల్లోనే మళ్లీ పీజేఆర్ తర్వాత ఖైరతాబాద్ కాంగ్రెస్ లో రోహిన్ రెడ్డి నాయకత్వం పెరిగింది. ఈ మేరకు నియోజకవర్గ ప్రజలకు దగ్గరవుతున్నారు. వారి సమస్యలపైనా అధికార పార్టీని నిలదీస్తున్నారు. మరోవైపు సాంప్రదాయ కాంగ్రెస్ ఓటర్లు, పీజేఆర్ అభిమానులు అంతా కాంగ్రెస్ కే జై కొట్టనున్నట్లు సమాచారం. ఈ మేరకు రోహిన్ రెడ్డికే టిక్కెట్ ఖరారు అయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో బీఆర్ఎస్ ఎమ్మెల్యే దానం నాగేందర్ ను ఓడించగల శక్తి సామర్థ్యాలు రోహిన్ రెడ్డికే ఉన్నాయని నియోజకవర్గంలో జోరుగా చర్చ సాగుతోంది.



Dr. c. Rohin Reddy

### అంతా అవినీతి అక్రమాలే..

ఖైరతాబాద్ లో ఖరీదైన ప్రభుత్వ భూములున్నాయని, వాటిల్లో అవినీతి, అక్రమాలే రాజ్యం ఏలుతున్నాయని రోహిన్ రెడ్డి మండిపడుతున్నారు. పేదలకు, మధ్యతరగతి ప్రజలను ఎమ్మెల్యే దానం మోసం చేశారని, నియోజకవర్గ సంక్షేమాన్ని, అభివృద్ధిని గాలికి వదిలేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే, మంత్రిని చేసిన కన్నతల్లి లాంటి కాంగ్రెస్ పార్టీని వదిలి బీఆర్ఎస్ పార్టీలో చేరి ప్రజలకు దానం చాలా దూరమయ్యారని చెప్పారు. ఈసారి నియోజకవర్గంలో అన్ని వర్గాల మద్దతుతో కాంగ్రెస్ పార్టీ భారీ విజయం సాధిస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ దఫా టీపీసీసీ ప్రెసిడెంట్ రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడనుందన్నారు. ఈసారి కాంగ్రెస్ సునామీలో బీఆర్ఎస్ కొట్టుకుపోతుందన్నారు.

# హామీ.. నెరవేరదేమీ.?

### - 'కారు' దిగేద్దాం సుమీ



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) "రాజకీయ పరిస్థితుల దృష్ట్యా, పార్టీ అభివృద్ధి దృష్ట్యా టికెట్ ఇవ్వలేకపోతున్నాం భవిష్యత్తులో మీకు కచ్చితంగా గౌరవం ఉంటుంది. నామినేటెడ్ పోస్టుగానీ, ఎమ్మెల్సీ పదవిగానీ ఇస్తాం, రాజ్యసభకైనా పంపిస్తాం" ఎన్నికలు వచ్చిన ప్రతిసారీ బీఆర్ఎస్ నేతలకు అధిష్ఠానం ఇస్తున్న హామీలివి. పార్టీలో మొదటినుంచీ ఉంటూ ప్రతి ఎన్నికల్లోనూ టికెట్ ఆశించడం, అధిష్ఠానం మొండిచేయి చూపిస్తూ సర్ది చెప్పడం అలవాటుగా మారిపోయింది. వచ్చే ఎన్నికలకుగాను ఇటీవల ప్రకటించిన అభ్యర్థుల జాబితాలోనూ స్థానం దక్కకపోవడంతో పార్టీలోని సీనియర్ నేతలు ఇక తమకు ఎప్పటికీ అవకాశం దక్కదా? అని ఆందోళన చెందుతున్నారు. తమకు గౌరవప్రదమైన పదవులు ఇస్తారా? లేక పార్టీని వీడాలా? అంటూ అదిష్ఠానంపై ఒత్తిడి పెంచుతున్నారు. దీంతో అధిష్ఠానం మంత్రులను రంగంలోకి దించుతోంది. అసంతృప్తులతో చర్చించి, పార్టీలోనే కొనసాగేలా ప్రయత్నాలను ముమ్మరం చేసింది. రాష్ట్రంలో ప్రతిపక్షాలను నిర్వీర్యం చేసేందుకు, సొంత పార్టీని బలోపేతం చేసుకునేందుకు ఇతర పార్టీల్లో ఉన్న బలమైన నేతలను బీఆర్ఎస్ అధిష్ఠానం గతంలో పార్టీలో చేర్చుకున్న విషయం తెలిసిందే. కాగా, చేరిక సందర్భంగా వారికి పలు హామీలు ఇచ్చింది.

### ఉండాలా.? వీడాలా.?

ఇలా చేరిన వారిలో యాదాద్రి భువనగిరి జిల్లా నుంచి ఆలేరు నియోజకవర్గానికి చెందిన మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు, మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్ బీజేపీ నుంచి వచ్చారు. ఇక భువనగిరికి చెందిన డీసీసీ అధ్యక్షుడు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస‌లో చేరారు. వీరే కాకుండా మునుగోడు, తుంగతుర్తి, నకిరేకల్ నియోజకవర్గాల నుంచి కూడా పలువురు నేతలు వచ్చి కారెక్కారు. కానీ, పార్టీలో చేరే వరకు హడావుడి చేసిన అధిష్ఠానం.. గులాబీ కండువా కప్పుకొన్నాక ఆయా నేతలను పట్టించుకున్న పాపాన పోవడంలేదన్న విమర్శలున్నాయి. వారంతా పార్టీలో ఉండాలా? వీడాలా? అనే సందిగ్ధంలో పడ్డారు.

### అనుచరులతో సమావేశాలు

ఇటీవల మోత్కుపల్లి నర్సింహులు తన అనుచరులతో యాదగిరిగుట్టలో సమావేశమయ్యారు. బూడిద భిక్షమయ్యగౌడ్ కూడా తనతో కలిసివచ్చే నేతలతో చర్చించినట్టు సమాచారం. భువనగిరి టికెట్ కోసం బీఆర్ఎస్ సీనియర్ నేత, గతంలో రెండుసార్లు ఎమ్మెల్యేగా పోటీ చేసిన చింతల వెంకటేశ్వర్‌రెడ్డి పట్టుబదుతున్నారు. ఈయనతో పాటు భువనగిరి టికెట్ తనకే వస్తుందన్న ఆశతో కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి ఇటీవల పార్టీలో చేరారు. అయితే అధిష్ఠానం మళ్లీ సిటింగ్ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డికే అవకాశం కల్పించింది. అనిల్‌కుమార్‌రెడ్డికి భువనగిరి ఎంపీగా పోటీ చేసే అవకాశం కల్పిస్తామని హామీ ఇచ్చినట్టుగా తెలుస్తోంది. చింతల వెంకటేశ్వర్‌రెడ్డికి అధిష్ఠానం ఎలాంటి భరోసా ఇవ్వకపోవడంతో ఆయన పార్టీని వీడాలన్న ఆలోచనలో ఉన్నారు. మరోవైపు అనిల్‌కుమార్‌రెడ్డి కూడా బీఆర్ఎస్ ను వీడి తిరిగి కాంగ్రెస్ లో చేరుతారన్న ప్రచారం జరుగుతోంది. అయితే ఈ ప్రచారాన్ని అధికార పార్టీ నేతలు ఖండిస్తున్నారు.

### బీజేపీలోకి చిత్తరంజన్ దాస్

బీఆర్ఎస్ అధిష్ఠానంపై కినుక వహించిన మాజీ మంత్రి, కల్వకుర్తిలో ఎన్‌టీఆర్‌ను ఓడించిన చిత్తరంజన్ దాస్ ఆ పార్టీని వీడాలని నిర్ణయించుకున్నారు. బీసీల్లో బలమైన నాయకుడిగా గుర్తింపు ఉన్న చిత్తరంజన్ దాపం చేరికతో తమ పార్టీ నేత ఆచారి గెలుపు సునాయాసమవుతుందని బీజేపీ భావిస్తోంది. జాతీయ స్థాయిలో చైర్మన్ పదవితో పాటు జడ్చర్లలో బీజేపీ అభ్యర్థిగా పోటీ చేసే అవకాశాన్ని కల్పిస్తామని బీజేపీ నేతలు చిత్తరంజన్ దాస్ కు చెబుతున్నట్లు సమాచారం.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588